ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

గురువారం 19 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 288 | Thursday 19 February 2026 | Vol.No 27 Issue No .288 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9440897445, 8074636674

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి18 : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం.. నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి




ముంబయి,ఫిబ్రవరి18 : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంపుసెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు మిగతా2లో..

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

- పటిష్ఠంగా చెత్తసేకరణ పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్,ఫిబ్రవరి18 : గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ మిగతా2లో..

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్టుగా ధరణి వ్యవహారం,
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు,
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి




హైదరాబాద్,ఫిబ్రవరి18 : తీగ లాగితే డొంక కదిలినట్టుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మిగతా2లో..

## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

- ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి18 : సాంకేతిక ప్రపంచంలో భారత తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ మిగతా2లో..

## రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఫిబ్రవరి18 : రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్లు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తమకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి మిగతా2లో..

## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

మిగతా2లో..

- దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే
- తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం
- బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు




## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

- ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం
- స్పెషల్ కమిషనర్ ప్రియాంక వెల్లడి

మిగతా2లో..

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి18 :హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ




మిగతా2లో..

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

- రీజనల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్
- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి18 : రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత పదేండ్ల బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజనల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైజింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు మిగతా2లో..

## క్యాతన్‌పల్లిలో అసలు సమస్య బాల్క సుమనే

- తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం
- కోరం లేకనే చైర్మన్ ఎన్నిక వాయిదా
- మంత్రి వివేక్ వెంకటస్వామి వివరణ



మంచిర్యాల,ఫిబ్రవరి18 : బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీరుపై తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమన్ తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇదేం పద్ధతని.. ఈ విషయంలో బాల్క సుమన్‌ని హరీశ్‌రావు మిగతా2లో..

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

- ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి
- ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటీ సిఎం



విశాఖపట్నం,ఫిబ్రవరి18 : దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ మిగతా2లో..

## దళితనాయకుడు బాల్క అరెస్ట దుర్మార్గం

- కాంగ్రెస్ అక్రమాలను ఎదిరించినందుకు అరెస్టా
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



హైదరాబాద్,ఫిబ్రవరి18 : క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను మిగతా2లో..

## ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

- ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం



హైదరాబాద్,ఫిబ్రవరి18 : తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని మిగతా2లో..

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్–విజయవాడ (ఎన్ హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

## దళితనాయకుడు బాల్క అరెస్ట్ దుర్మార్గం

అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పెత్తనం ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నది అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మరుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరును నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించడంతో మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్ఫూర్తిభావాన్ని సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటములు కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని విధిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

హైదరాబాద్,ఫిబ్రవరి18 : రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు ఆన్ ÷-లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడక గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ ఎస్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడక గదుల ఇల్లు నిర్మించుకుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5–10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కే ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులను సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించామని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతన్‌పల్లిలో అసలు సమస్య బాల్క సుమనే

సమర్థిస్తారా అని ప్రశ్నించారు. బుధవారం క్యాతనపల్లిలో మీడియాతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనపల్లెలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. సుమన్ దౌర్జన్యం అందరూ చూశారన్నారు. సుమన్ ఆరోపణలన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. ఆయన రెచ్చగొట్టి డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహించారు. మొదటిరోజు కోరం లేకపోవడంతో క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికని వాయిదా వేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రెండోరోజు బయటి వాళ్లు వచ్చి గొడవ చేశారని చెప్పుకొచ్చారు. అనవసర గొడవ కారణంగా రెండోరోజు వాయిదా పడిందని అన్నారు. ఎన్నిక ప్రాసెస్‌ను తాము అడ్డుకోలేదని స్పష్టం చేశారు. బాల్కసుమన్ తమ మీద రాళ్లు విసిరారని, దాడి చేశారని ఆరోపణలు చేశారు. రెండురోజులుగా సుమన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో చెన్నూరు, క్యాతనపల్లెలో సరిగా ఎన్నికలు జరగలేదని, గుండాయిజంతో మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు క్యాంపు పెట్టుకుంటే ఎక్కడైనా తాము గొడవ చేశామా అని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశ్నల వర్షం కురిపించారు. తాము ఎలాంటి అధికార దుర్వినియోగం చేయలేదని తేల్చిచెప్పారు. మంత్రి, ఎంపీ కార్లపై రాళ్లు విసరడం సరైనదైనా అని నిలదీశారు. తమపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయినా బాధలో బాల్కసుమన్ తమపై ఫ్రస్టేషన్ చూపుతున్నారన్ని ÷ర్ అయ్యారు. హరీశ్‌రావుకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే సుమన్ తమపై చేసిన దాడిని ఖండించాలని అన్నారు. తాము చెన్నూరులో ఏరోజు బీఆర్ఎస్‌పై దాడి చేయలేదని... ఎవరినీ అరెస్ట్ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అధ్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బడ్జెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మీ నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మీ కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మీ కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అ÷-దదెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ ప్రక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీప, ఖీఖీఖీ, హైదరాబాద్–విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు వివిధశలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ఫ్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ఫ్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు.

తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ుతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

హైదరాబాద్,ఫిబ్రవరి18 : తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ – జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రెడెన్స్, ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

సమ్మిట్–2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

# సంపాదకీయం

## గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశు ద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు.

ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ
పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శు భ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# పక్కా నీటి ప్రణాళికలే మేలు !



పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉ ందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ⁓ూష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉ ందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గ చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీ య జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్దంగా సాగాల్సిన విషయం.

## కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ సోదరీమణుల మీద దౌర్జన్యం

కరీంనగర్, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు తాగి వచ్చి తమ మహిళా కౌన్సిలర్ సోదరీమణులను తాకరాని చోట తాకారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి వివేక్, ఎంపీ వంశీ అక్కడ కూర్చుని మా సోదరీమణుల మీద దౌర్జన్యం చేయిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఆడకూతుళ్లు లేరా నిలదీశారు. తాను రౌడీయిజం చేయలేదని, మంత్రి, ఎంపీలే రౌడీయిజం చేశారని ఆరోపించారు. మంత్రి, ఎంపీ తీరుకు నిరసనగా బీఆర్ఎస్, సీపీఐ కలిసి క్యాతనపల్లి మున్సిపాలిటీ బంద్‌కు పిలుపునిస్తున్నామని అన్నారు.క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో బాల్క సుమన్ సీపీఐ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఒక మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా, సిగ్గుండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు విజ్ఞప్తి చేస్తే ఛైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేందుకు సిద్ధమే అన్నారు. తమ ఆడకూతుళ్ల కంటే మున్సిపల్ ఛైర్మన్ పదవి తమకు ఎక్కువ ఏమీ కాదని అన్నారు. వివేక్ కుటుంబం ఎన్ని పదవులు అనుభవించింది, ఈ ప్రాంతంలో వారికి ఎంత గౌరవం ఉంది, కానీ ఇప్పుడు ఇంత దిగజారి ప్రవర్తించడమేమిటని ధ్వజమెత్తారు. ఇంత అనైతిక చర్యలకు పాల్పడమేమిటని ప్రశ్నించారు. రేపు బంద్‌కు అందరూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుపోలీసుల తీరుపై బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా ప్రవర్తించారని ఆరోపించారు. ఇక ఖాకీ దుస్తులు అవసరం లేదు, కాంగ్రెస్ రంగు దుస్తులు వేసుకుని, రేవంత్ రెడ్డి పాటలు పెట్టుకుని డ్యాన్స్ చేసుకోండని వ్యాఖ్యలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోవాలని అన్నారు. ప్రజల పక్షాన, సింగరేణి కార్మికుల పక్షాన, రైతుల పక్షాన ప్రతిపక్ష నాయకుడిగా తాను పోరాటం చేస్తానని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా, బీఆర్ఎస్ 10, కాంగ్రెస్ 7, సీపీఐ 4, స్వతంత్రులు ఒక స్థానాన్ని గెలుచుకున్నారు. అయితే రెండు ఎక్స్ అఫీషియో సభ్యులు, స్వతంత్ర అభ్యర్థి మద్దతుతో కాంగ్రెస్ బలం 10కి చేరుకుంది. దీంతో క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక ఉత్కంఠగా మారింది. అయితే ఉద్రిక్తతల నేపథ్యంలో కోరం లేదని చెబుతూ క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు.



## ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు

# ఛత్రపతి శివాజీ మహారాజ్

### -నేడు ఆయన జయంతి

వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సూల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్‌ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్‌ఘడ్ కోట లోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు. శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్‌ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు.

శివాజీ పరాక్రమాలను తెలుసు కున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్‌లో మోహ రిస్తాడు. సమీపంలోని పన్‌హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్‌హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం. శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్‌సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకుని క్రమంగా మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు. మొఘల్ సర్దార్‌గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీల తిరుగుబాటుకు బయపడి శివాజీని హతమర్చకుండా అతిథిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడినుంచి తప్పించున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది.(ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశిలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు.

# వైద్యాధికారులతో సమీక్ష సమావేశం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారదా దేవి అధ్యక్షతన నేడు కలెక్టరేట్ సమావేశం మందిరం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ముందుగా మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ సిస్టం ద్వారా ఉద్యోగానికి సరి ఐన సమయంలో లో హాజరై ప్రజలకు అందించవలసిన సేవలపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చికిత్సలు విస్తృతమైన సేవలను అందించాలని కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను సారా ప్రకారము ఉద్యోగ ధర్మం లో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, మాతా శిశు సంరక్షణ, రాష్ట్రీయ బాల సంరక్షణ, కిశోర రక్ష మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని కోరినారు. జిల్లాలో ప్రభుత్వ మెడికల్ ఇన్స్టిట్యూట్లో సమస్యలు ఉంటే వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ద్వారా సరిచేసుకోవాలని తెలిపినారు. ప్రైవేటు హాస్పిటల్ లో సిజేరియన్ ఆపరేషన్లు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇగ్భత్ అహ్మద్, డాక్టర్ సరిత, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ రవీందర్ , వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి



ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర)బీఆర్ఎస్ పార్టీలో ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు భాషబోయిన లింగయ్య భారతీయ జనతా పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి సమక్షంలో వారి నివాసంలో లింగయ్య గారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధన ప్రకారం నడుచుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలి అని మల్లారెడ్డి అన్నారు వారితో పాటు పుల్లయిగూడెం గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య బీజేపీ మండల నాయకులు బండి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టర్‌కు హైకోర్టు భారీ షాక్..
# 6 నెలల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)తెలంగాణ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ఒక ఐఏఎస్ అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సంచలన తీర్పు వెలువరించిందికోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారనే ఆరోపణలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా కూడా విధించింది. ఉన్నత స్థాయి అధికారికి జైలు శిక్ష పడటం రాష్ట్ర అధికార వర్గాల్లో పెను సంచలనంగా మారింది. కేసు నేపథ్యం:ఒక భూ వివాదానికి సంబంధించి బాధితురాలు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, వివాదంలోని ఇరు పక్షాలకు నోటీసులు ఇచ్చి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని మెదక్ కలెక్టర్‌ను ఆదేశించిందిఅయితే, కోర్టు విధించిన గడువు ముగిసినప్పటికీ కలెక్టర్ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిని 'కోర్టు ధిక్కరణ' గా పరిగణించిన బాధితురాలు మళ్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు:ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం కలెక్టర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను అమలు చేయకపోవడం అంటే న్యాయ వ్యవస్థను అవమానించడమే" అని జస్టిస్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ అధికారులు కోర్టు ఉత్తర్వులను గౌరవించాల్సిందేనని స్పష్టం చేస్తూ జైలు శిక్షను ఖరారు చేశారు. తదుపరి చర్యలు:సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పుపై కలెక్టర్ రాహుల్ రాజ్ హైకోర్టులోని డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసే అవకాశం ఉంది. ఈ అప్పీలు దాఖలయ్యే వరకు శిక్ష అమలుపై స్టే ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఒక జిల్లా కలెక్టర్‌కు ఇలాంటి తీర్పు వెలువడటం తెలంగాణ ఐఏఎస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది...

# విద్యార్థులకు అంతరిక్ష ప్రయాణం వీక్షించే అవకాశం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర జాతీయ సైన్స్ దినో త్సవాన్ని పురస్కరించుకొని దేశ అంతరిక్ష ప్రయాణాన్ని 'ఎక్స్ప్లోరా స్పేస్ ఎడ్యుకేషన్' పేరిట ఖగోళ టెలిస్కోప్ల ద్వారా విద్యార్థులకు సులభంగా వీక్షించే ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలో ఈ నెల 28న రాకెట్ రుద్రమ ఆవిష్కరణను పురస్కరించుకొని నిర్వహించిన విలే కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుడా, నిట్, ఏటీడీఆర్ఎల్ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్, ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి సంయుక్తాధ్వ ర్యంలో ఈ నెల 18 నుంచి 27 వరకు వరంగల్ భద్రకాళీ బండ్ వద్ద 'మిషన్ గ్యాలరీ థీమ్' ప్రద ర్శన, 'స్టార్ గేజింగ్' పేరిట నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ ఖగోళ టెలిస్కోప్ల ద్వారా అంతరిక్షంలోని చంద్రుడు, గ్రహాలు, ఆకాశం లోని విశేషాలు వీక్షించేందుకు అవకాశం కల్పించి నట్లు తెలిపారు. కాళోజీ కళా క్షేత్రంలో 28న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి రూపొందించిన రాకెట్ రుద్రమ వీ.01 ఆవిష్కరణ ఉంటుందన్నారు. అనంతరం కార్యక్రమ గోడ పత్రి కలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్పాయ్, నిట్ నోడల్ అధికారి ఆంజనేయులు, సీపీవో అజిత్రెడ్డి, ఈఈ భీమ్రావు, ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి, జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస్వామి పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు,లీకేజీలు, అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 17ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపైసమీకృతజిల్లాకార్యాలయాలసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారివెంకటరమణ, మున్సిపల్, విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతు జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకుపరీక్షలుజరుగుతాయని తెలిపారు. ప్రథమసంవత్సరం పరీక్షలకు 7,557 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 7,616 మంది కలిపి మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరించారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో 34 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు ఎస్కార్ట్ మధ్య భద్రతతో తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేసి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, ప్రతి కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని తెలిపారు. ప్రశ్నపత్రాలు, ఆన్సర్ షీట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, సెల్ ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించవద్దని, క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే లోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ, చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, రాష్ట్రస్థాయి పరీక్షల పైనే ప్రభావం పడుతుందని విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో ఏ దశలోనూ పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాద్యులపై కఠిన చర్యలుతీసుకుంటామని కలెక్టర్హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఇఓ రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్స్



భూపాలపల్లి జిల్లా 18 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)నాచారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ హాజరయ్యారు. కొంపెల్లి లిటిల్ మాస్టర్స్ టీం ఆహ్వానం మేరకు విచ్చేసి, అక్కడి క్రీడాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక మరియు శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, స్నేహభావం, జట్టు భావన పెరుగుతాయని అన్నారు. ముఖ్యంగా క్రికెట్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన అద్భుతమైన ఆటగా కొనసాగుతోందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవ్వాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారుల అభివృద్ధికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్రీడాకారుల పరిచయం అనంతరం టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ప్రతి టీంకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలలో ఏకరూప దుస్తులుపంపిణీ

జన్నారం, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : అంగన్వా డీ కేంద్రంలో పిల్లలకు ఎకరూప దుస్తులను సర్పంచ్ సూతరి సుమలత వినయ్ పంపిణీ చేశారు .జన్నా రం మండలంలోని చింతగూడ గ్రామపంచాయతీ పరిదిలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజు న. పిల్లలకు ప్రభుత్వం నుండి వచ్చిన ఎకరూప దు స్తులతో పాటు గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లను సర్పంచ్ సూతరి సుమలత వినయ్ పంపిణి చేశారు. అనం తరం తాటి శ్రీమత్ పటేల్ కు అక్షరాబ్యాసం, కస్తూ రి వేదానిషికి అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ తాటి అనిత, ఏ ఎన్ ఎం భూక్యా రాజేశ్వరి, ఆశ కార్యకర్త కందుల స్వరూప పాల్గొన్నారు.

# ఉద్యానవన పథకాలు సద్వినియోగం చేసుకోండి





కల్లూరు ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం అందిస్తున్న ఉద్యానవన శాఖలోని సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన,పట్టు శాఖ అధికారి యం వి మధుసూదన్ రైతులను కోరారు. బుధవారం మండలం లోని పెద్దకోరుకొండి, మున్సిపాలిటీ కేంద్రంలోని హనుమతండాలోని రైతులను కలుసుకొని సూచనలు సలహాలు అందించారు. హనుమాతండాలో బానోత్ రాందాస్ మామిడి తోటలో రాయితీ పై కట్టిన ఫ్రూట్ బ్యాగ్స్ ను సందర్శించడం జరిగింది. ఫ్రూట్ బ్యాగ్స్ కట్టడం వల్ల కాయ నాణ్యత పెరుగుతుందని, చీడ,పీడ ల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. పెద్దకోరుకోండిలో దేవభక్తిని రవి సాగుచేస్తున్న ఆయిల్ పామ్ పంటను సందర్శించినారు. అయిల్ పామ్ లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఉద్యానవన శాఖ నుండి ఆయిల్ పామ్, డ్రిప్, ప్లాస్టిక్ క్రేట్స్, నీటి కుంటలకు ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్,స్కిప్పర్ కంపెనీ ప్రతినిధులు నరేష్,సుమన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

## అబ్దుల్ మాలిక్




ఖమ్మం అర్బ్ ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) పవిత్ర రమజాన్ అత్యంత శుభప్రదమైన మాసం శుభాల సిరులు వర్షంచే వరాల వసంతం. ఈ మాసంలోనే పవిత్ర అంతిము దివ్య ఖుర్ఆన్ అవతరించింది. ఇది సమస్త మానవాళికి మార్గదర్శిని. ఈ మాసంలోనే రోజా వ్రతం విధిగా నిర్ణయించబడింది. వేయి మాసాల కన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్' ఉంది. ఈ మాసంలో చేసే ఒక్క సత్కార్యానికి అనేక రెట్లు అధికంగా పుణ్యఫలం లభిస్తుంది. ఒక విధిని ఆచరిస్తే డెబ్బై విధులు ఆచరించిన దానితో సమానమైన పుణ్యం లభిస్తుంది. సమాజంలో మంచి మార్పు కనిపిస్తుంది. 'ఫిత్రా' ఆదేశాలు కూడా ఈ మాసంలోనే అవతరించాయి. ఫిత్రా అన్నది పేదసాదల హక్కు, ఫిత్రాల వల్ల వారికి ఆర్థికంగా కాస్త ఊరట లభిస్తుంది. జకాత్ కూడా ఈ మాసంలోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదసాదల ఆర్థిక అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. 'తరావీహ్' నమాజులు కూడా ఈ మాసంలోనే ఆచరించబడ తాయి. అదనపు పుణ్యాలు మూటగట్టుకోవడానికి ఇదొక సువర్ణా వకాశం. ఈ పవిత్ర మాసంలో ఎవరైతే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు. సహనం వహించవలసిన నెల రమజాన్,రమజాన్ మాసం సహనం, నిగ్రహం పాటించవలసిన నెల, సహనానికి ప్రతిఫలం స్వర్గం. ఇది సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాల్సిన నెల. శారీరక సాధనాలు, ఆరాధనలు, ఉపవాసనలు, గ్రంథ పారాయణాలు మనిషి అంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచనా తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మునిషి ప్రవర్తనలలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్టా గరిష్టత, పదాచారం చోటుచేసుకుంటాయి. మనిషి ఆధ్యాత్మికతకు, సర్వతోముఖాభివృద్ధికి, మనోవికాసానికి రమజాన్ దారి చూపిస్తుంది. ఇది విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్ఆన్ ను మానవాళికి ఈ మాసంలోనే అందించింది. ఈ అంతిను దివ్య ఖుర్ఆన్ ఆవతరం సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యా పోషకులుగా, క్రమశిక్షణా దురం ధరులుగా సంస్కారవంతులుగా చేసింది. బాధితులు, అణగారిన వారి కోసం, పోరాడే వారిగా మనుమల్ని తీర్చిదిద్దింది. పవిత్ర ఖుర్ఆన్ అవసరార్థుల కోసం, ప్రేరణాత్మక, విప్లవాత్మకమైన జీవన విధానాన్ని, నిరాడంబరమైన నైతిక జీవితాన్ని ప్రపంచానికి అందించింది. సౌమ్ అంటే ఉపవాసంఉపవాసాన్ని అరబీ భాషలో 'సౌమ్' అంటారు. దీని అర్థం 'ఆగి పోవడం', 'నియంత్రించుకోవడం'. ఈ నెలలో ఆహారపదార్థాలను కొంచెం దూరంగా ఉండటమే కాదు. తమను తాము చెడు నుంచి కూడా దూరంగా ఉంటారు. ఫిత్రా నిరుపేదల హక్కుఫిత్రా దానం పేదల పాలిట పెన్నిది. వారు పండుగ పూట పస్తు లుండకుండా అందరితో పాటు వారు కూడా సంతోషంగా పండుగ పూట గడిపేందుకు దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. ఒకటి విశ్వాసి మాత్రం ఫిత్రా చెల్లించి తన ఆనందాన్ని ప్రకటిస్తూ అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. రెండు, ఉపవాసస్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరమవుతాయి, మూడు, ఇది నిరుపేదల ఇళ్ళల్లో సంతోషాన్ని, ఆనందాన్ని నింపుతుంది. వారు సంతోషంగా పండుగ జరుపుకునేందుకు ఉపయోగపడుతుంది. అసమానతలను తొలగించే సాధనం జకాతజకాత్ అన్న పదం 'జకీ' నుంచి వచ్చింది. జక అంటే అర్థం పెరుగుట, ఎదుగుట, వృద్ధి చెందుట, అభివృద్ధి, వ్యాపించుటం మొదలైనవి. జకాత్ అంటే ప్రతి ధనవంతుడు తన ధనం నుండి కొంత ధనాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత ధనంనుండి నిర్ణీత ప్రజల కొరకు ఇచ్చే ధనమే జకాత్తరావీహ్ నమాజ్రమజాన్ నెలలోని తరావీహ్ నమాజు పుణ్యం రీత్యా ఎంతో ఘనమయిన నమాజు. దాన్ని నెరవేర్చమని హదీసుల్లో తాకీదు చేయబడింది. అయినప్పటికీ అది నఫిల్ నమాజు మాత్రమే. ఈ నఫిల్ నమాజును రమజాన్ నమాజుగా పేర్కొనటం జరిగింది. కాని తర్వాతి కాలంలో ఇది 'తరావీహ్ నమాజ్'గా నామాంతరం జరిగింది. తరావీహ్ అనేది తర్వీహ్ అనే పదానికి బహు వచనం. తరావీహ్ అంటే విశ్రాంతి, విరామం అని అర్థం. మహాప్రవక్త(స) అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. ఆ విధంగా నాలుగు రకాతుల తరువాత కాసేపు విశ్రాంతి తీసుకునేవారు. ఎవరయితే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలా పేక్షతో తరావీహ్ నమాజ్ చేస్తాడో అతడు పూర్వం చేసిన అపరా ధాలను అల్లాహ్ క్షమిస్తాడు. (ముత్తఫకున్ అలైహి)దైవప్రవక్త(స)రమజాన్ మాసం చివరి పదిరోజులు ఏతెకాఫ్ చేసే వారని అబ్దుల్లా బిన్ ఉమర్(ర) తెలిపారు. (బుఖారీ, ముస్లిమ్)హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించారు: దైవ సందేశహరులు (స) రమజాన్ చివరి పది రోజులు రాగానే రాత్రిళ్ళు ఇతోధికంగా జాగరణ చేసి దైవారాధనలో గడిపేవారు. తన సతీమణుల్ని కూడా మేల్కొలిపేవారు. అధికోత్సహంతో దైవారాధనలో నిమగ్నులయ్యే వారు.

## పద్మావతి ఖని మైన్‌లో టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుకు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణ

కొత్తగూడెం టౌన్ కొత్తగూడెం ఏరియా పరిధిలోని పద్మావతి ఖని మైన్‌లో టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా బుధవారం ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోస్టుకు మొత్తం 05 ఖాళీలు ఉండగా, అర్హత కలిగిన ఇద్దరు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టులకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షను పద్మావతి ఖని మైన్‌లో కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణకు అవసరమైన పరికరాలు, వసతులను మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ సమకూర్చారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్.ఓ.టి. జి.ఎం జి.వి. కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, ఎస్.ఈ (ఐఈడి) కే.ఆర్. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అలాగే పర్సనల్ విభాగానికి చెందిన డి. కిషోర్ కుమార్ మరియు టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. సక్రమమైన ఎంపిక ప్రక్రియ ద్వారా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి మైనింగ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు యాజమాన్యం కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వైసిపి ఎమ్మెల్యేతో టిడిపి ఎమ్మెల్యేల సరదా

అమరావతి,ఫిబ్రవరి18 : అసెంబ్లీ ఆవరణలో తెదేపా ఎమ్మెల్యేలకు వైకాపా ఎమ్మెల్యే చంద్రశేఖర్ తారసపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను వైకాపా ఎమ్మెల్యే పలకరించారు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా చిట్‌చాట్ జరిగింది. బిల్ గేట్స్ స్థాయి తెలియకుండా విమర్శించే స్థాయికి మీ పార్టీ దిగజారిపోయిందని తెదేపా ఎమ్మెల్యేలు ఆయనను అడిగారు. అసెంబ్లీకి వచ్చి బ్జడెట్ లెక్కలు అడగకుండా.. ప్రెస్‌మీట్ పెట్టి బిల్‌గేట్స్ టీ, కాఫీ ఖర్చులంటూ నవ్వులపాలయ్యారుగా.. అని ఎంఎస్ రాజు ఎద్దేవా చేశారు.

# వీర శివాజీ శోభాయాత్ర బైక్ ర్యాలీ




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 19 చక్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ శోభయాత్ర బైక్ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా హిందూ వాహిని ఆధ్వర్యంలో చక్రవర్తి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో భాగంగా శోభయాత్ర చేయడం జరుగుతుంది. ఈసారి మరి ఇంత ఉత్సాహంగా మనకు రాజ్ సింగ్ గోషామహల్ ఎమ్మెల్యే మనకు ముఖ్యఅతిథిగా వచ్చేస్తున్నారు. బైక్ ర్యాలీ కడిపికొండ బ్రిడ్జి నుండి కాజీపేట ఎన్ఐటి ఆధార్ జంక్షన్ హనుమకొండ చౌరస్తా ఎంజిఎం తోట గ్రౌండ్ వద్ద ముగిస్తుంది కావున వరంగల్ కాజీపేట హనుమకొండ హిందూ యువకిశోర్లు వేలాదిగా తరలివచ్చి శోభయాత్రను బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ సూర్య ప్రకాశ్ రెడ్డి, వరంగల్ సంయోజాక్ చత్రపతి శివాజీ, ప్రత్యేక ఆహ్వానితులు రామ్ శర్మ, ప్రవీణ్ దాదా, సాగర్ అఖిల్ యాదవ్, అనిల్, కార్తీక్ పలుగులు పాల్గొనున్నారు..

# ఇండస్ టవర్స్ 'నారి సమ్మాన్' కార్యక్రమం

## బాలికలకు శానిటరీ ప్యాడ్ యంత్రాలు, ప్యాడ్ బ్యాంకుల అందజేత



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మౌలిక సదుపాయాల కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ పింకిష్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో తన సీఎస్ఆర్ కార్యక్రమం కింద 'నారి సమ్మాన్' కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ రెండు జిల్లాల్లో 75 ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషిన్ల స్థాపనను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇండస్ టవర్స్ లిమిటెడ్ సీఓఓ తేజిందర్ కల్రా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పింకిష్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, ప్రెసిడెంట్ అరుణ్ గుప్తాతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా, కౌమార బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి పాఠశాలలో ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ కోసం చెత్తబుట్టలు, ప్యాడ్ బ్యాంకులు(నిల్వ అల్మారాలు) కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ హాజరై ఇండస్ టవర్స్, పింకిష్ కృషిని అభినందించినట్లు తెలిపారు.

# రంజాన్ మాసం సందర్భంగా వ్యాపారస్తులకు వెసులుబాటు

ఖమ్మం ఫిబ్రవరి 18 (నిజం ఆంధ్ర)పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ దుకాణాలు మరియు సంస్థల చట్టం,1988లోని సెక్షన్ 76 మరియు జీఓఎంఎస్ నం.36 ప్రకారం కార్మిక కమిషనర్ ,తెలంగాణ ఎం. దానకిశోర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అన్ని షాపులు మరియు వాణిజ్య సంస్థలకు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988లోని సెక్షన్ 7(1), 12(1) మరియు 31(1) నిబంధనల నుండి తేదీ 19.02.2026 నుండి 20.03.2026 వరకు సెహ్రీ వేళ అంటే తెల్లవారుజామున 5 గంటల వరకు పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం మినహాయింపు మంజూరు చేసింది.అయినప్పటికీ యజమానులు తప్పనిసరిగా కొన్ని నిబంధనలు పాటించాలని ఉప కార్మిక కమిషనర్ శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. అవేమిటంటే రోజుకు 8 గంటలకు మించి లేదా వారానికి 48 గంటలకు మించి పని చేయించుకున్నట్లయితే సెక్షన్ 37 ప్రకారం సాధారణ వేతనానికి రెండింతలు అదనపు వేతనం చెల్లించాలి, సెలవు దినాలలో పని చేసిన ఉద్యోగులకు పరిహార సెలవు మంజూరు చేయాలి, ఏ రోజైనా గరిష్టంగా 13 గంటలకు మించి పని వ్యాప్తి ఉండకూడదు మరియు మహిళా ఉద్యోగులను రాత్రి 8:30 గంటల తర్వాత పని చేయించకూడదు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ ఆకస్మిక తనిఖీ

కొత్తగూడెం టౌన్ కొత్తగూడెం పట్టణంలోని, రామవరం పంజాబ్ గడ్డ 18వ డివిజన్ పరిధిలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం ను బుధవారం ఉదయం 11 గంటలకు కార్పొరేటర్ కంచర్ల హిమాశ్రీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను వారు సమగ్రంగా పరిశీలించారు. అక్కడి డాక్టర్లతో మాట్లాడిన వారు, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎక్స్‌రే, స్కానింగ్ వంటి పరీక్షలు రోగులను బయటకు పంపకుండా ఆసుపత్రిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోగులకు మధ్యాహ్న భోజనం అందించే వంటశాలను పరిశీలించిన కార్పొరేటర్, అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి రోగులకు రుచికరమైన మరియు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ వర్కర్లకు కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటి మోహన్రావు, ఆరు వార్డుల ఇంచార్జి కార్యదర్శి మండల రాజేశ్వరరావు,



18వ డివిజన్ శాఖ కార్యదర్శి హరినాథ్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎండి ముస్తఫా, సిపిఐ నాయకులు సుదర్శన్, చప్పిడి కోటేశ్వరరావు, బడుగు భాస్కర్ కృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు మన్నెంపెల్లి నిఖిల్, రాయుడు మాధవ్, గద్దం ప్రసాద్, నరేందర్ శేఖర్, 18వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఇంచార్జ్ లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ కు జైలు శిక్ష విధించిన తెలంగాణ హైకోర్టు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 18భూవివాదాన్ని క్షేత్ర స్థాయిలో విచారించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కు హైకోర్టు ఆదేశంగడువు ముగిసినా ఎలాంటి చర్యలు తీసుకోని కలెక్టర్కోర్టుధిక్కరణ కుపాల్పడ్డారంటూశిక్షవిధించినహైకోర్టుభూ వివాదానికి సంబంధించిన కేసులో న్యాయస్థానం ఆదేశాలను ఉద్దేశపూర్వకంగాఉల్లంఘించారనే ఆరోపణలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు తెలంగాణ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. కోర్టు ధిక్కరణ కేసులో ఆయనకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ సంచలనతీర్పువెలువరించింది. శిక్షతో పాటు రూ.2 వేలజరిమానా కూడా విధించింది. ఉన్నత స్థాయి అధికారికి ఇలాంటి శిక్ష పడటం రాష్ట్రవ్యాప్తంగా అధికార వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది.కేసు వివరాల్లోకి వెళితే... భూహక్కులకుసంబంధించి ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు, వివాదంలోని ఇరు పక్షాలకు నోటీసులు జారీ చేసిక్షేత్రస్థాయిలోసమస్యనుపరిష్కరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ క్రమంలో, న్యాయస్థానం విధించిన గడువు ముగిసినా కలెక్టర్ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో మహిళమళ్లీకోర్టునుఆశ్రయ

# రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాము : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

## నల్లగొండ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని,పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్‌స్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం



జరిగిందని, ఎస్ఎల్ బిసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారుకార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడ తాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగస్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొని ఉందని, నాణ్యమైన విద్య ,అహ్లాదకరమైన వాతావరణంలో అందించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హై జీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష్ణోగ్రతల ను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్,కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశు రాం,తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ పాలకవర్గానికి టీచర్స్ కాలనీలో ఘన సన్మానం

## వార్డు అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తాం : చైర్మన్, వైస్ చైర్మన్ లు

## వార్డు అభివృద్ధే నా ప్రధాన ధ్యేయం: కౌన్సిలర్ రాజు నాయక్

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర):పట్టణంలోని 6వ వార్డు టీచర్స్ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వం , వైస్ చైర్మన్ అందె మోహన్, వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, 24వ వార్డు కౌన్సిలర్ అగ్గనూరు విశాల లను ఆలయ కమిటీ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాలని పెద్దలు భారీగా హాజరయ్యారు. ఎఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్ మాట్లాడుతూ.. వార్డు సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. 6వ వార్డు టీచర్స్ కాలనీ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని



చైర్మన్ స్పష్టం చేశారు. అదేవిధంగా స్థానిక కౌన్సిలర్ రాజునాయక్ మాట్లాడుతూ... వార్డు అభివృద్ధే నా ప్రధాన ధ్యేయమని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చైర్మన్, వైస్ చైర్మన్ లతో కలిసి పని చేస్తూ వార్డును ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలని పెద్దలు పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు టీచర్స్ కాలనీ అధ్యక్షులు ఆలయ కమిటీ అధ్యక్షులు వావిలాల మల్లేష్ సాగర్, రాజేందర్, రాజు చారి, రాందాస్ శంకరయ్య , ఉప్పరిగడ్డ సర్పంచ్ చందులాల్ నాయక్, నల్లమోని శ్రీనివాస్, గోపాల్ చారి, కృష్ణారెడ్డి, విజయకుమార్ రెడ్డి, గోనెల శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, మనోహర్ రెడ్డి, శ్రీకాంత్, హరినాయక్,వెంకటయ్య గౌడ్, రవి తేజ, రవి నాయక్, నడికుడానర్సింలు, రవి చారి, అమర్నాథ్ రెడ్డి, సుదర్శన్, పాత్లవత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదమిత్ర శిక్షణ ఎంతో అవసరం

## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ ములగారం



ఖమ్మం, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో "యువ ఆపదమిత్ర ట్రైనింగ్ ప్రోగ్రామ్" ప్రారంభించడం జరిగింది. ఈ ప్రోగ్రాం వారం రోజులపాటు(18-02-2026 శీ 24-02-2026) జరుగుతుంది. సుమారు వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి రావడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ని ప్రారంభించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. కుమార్ ములగారం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సివిక్ సెన్స్ అండ్ కామన్ సెన్స్ కలిగి ఉండాలని మరియు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి =జఖజూ డైరెక్టర్ ాతీ ప్రొఫెసర్ నగేష్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో ఎలా రిస్క్ చేయాలనే విషయాలను ఈ వారం రోజులు పాటు తెలియజేస్తారని వాలంటీర్లు అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వారం రోజులపాటు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కి విచ్చేసిన వాలంటీర్లు అందరూ మంచిగా ట్రైనింగ్ పొంది ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఉస్మానియా యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్. జప్ఠ. వెంకటేశ్వర్లు , ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఏపీఓ.అజయ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ ఉ షారాణి , ఖమ్మం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు్రా. భాస్కర్ రెడ్డి, స్వాతి ఆర్ సి యు ఈ ఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# నేటికీ అమృత వాక్కులుగా ప్రకాశిస్తున్న వేమన పద్యాలు

## 'విజ్ఞాన్' లో ఘనంగా యోగివేమన జయంతి

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) సుప్రసిద్ధ తెలుగు కవి యోగివేమన 17వ శతాబ్దంలో రచించిన పద్యాలు నేటికీ అమృతవాక్కులుగా ప్రకాశిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లెందులోని 'విజ్ఞాన్' విద్యా సంస్థలో బుధవారం యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ యోగివేమన 'విశ్వదాభిరామ వినురవేమ' అనే మకుటంతో, ఆటవెలది ఛందస్సులో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఎన్నో సాంఘిక, ఆధ్యాత్మిక పద్యాలను రచించారన్నారు. కడప జిల్లాలో జన్మించిన వేమన అచలయోగ సిద్ధాంతాన్ని బోధిస్తూ పద్యాల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించారన్నారు. బాల్యంలో ఒక నిర్దిష్ట సంఘటన తర్వాత ఆయనలో తీవ్ర పరివర్తన వచ్చి ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లారని స్పష్టం చేశారు. యోగి వేమన పద్యాలు అత్యంత సరళమైన తెలుగు భాషలో ఉంటాయని, ఆయన రాసిన వేలాది పద్యాలు ఆ కాలంలోని సామాజిక అసమానతలు, నిత్య జీవిత సత్యాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. వేమన కులమత భేదాలను, మూఢాచారాలను ఖండించారని మానవత్వమే ముఖ్యమని, ఆత్మజ్ఞానమే అసలైన యోగమని బోధించారని, ఆయన పద్యాలు నేటికీ నిత్యజీవితంలో నీతి వాక్యాలుగా నిలిచిపోయాయని వివరించారు. 19వ శతాబ్దంలో సిపి. బ్రౌన్ వేమన పద్యాలను సేకరించి వాటిని ఆంగ్లంలోకి అనువదించి, ముద్రించి ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.వేమన రాసిన అద్భుతమైన పద్యమైన 'అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను సజ్జనుండు పలుకు చల్లగాను కంచు మ్రోగినట్లు కనకంబుమ్రోగునా విశ్వదాభిరామ వినురవేమ' భావాన్ని తెలియజేస్తూ పలుకు నేర్చిన ప్రతి పిల్లవాడూను నేర్వదగిన మొదటి పద్యమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి .నర్సయ్య మాట్లాడుతూ వేమన రాసిన నీతి పద్యాలు కాలాతీతమైనవని, వాటిని నిత్యజీవితానికి అన్వయింపజేసుకుని పిల్లలు సత్పరివర్త పరాయణులుగా నైతిక విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొంటూ తమ విద్యార్థులచే యోగివేమన రాసిన పద్యాలను చదివించి అందులోని భావాలను గ్రహింపజేశారు.

# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఫిబ్రవరి- 18 ( విజన్ ఆంధ్ర)నేషనల్ హైవే ప్రాజెక్ట్ ల పూర్తికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నేషనల్ హైవే ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి ధాంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్ భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. 1.38 ఎకరాల భూసేకరణ కు ప్రక్రియ పూర్తి చేసి, భూమి అప్పగించాలన్నారు. అదనపు భూసేకరణ కు సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసినట్లు, పిడి ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నట్లు తెలిపారు. మార్చి 15కల్లా పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. నాగపూర్-అమరావతి నేషనల్ హైవే ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-1కు సంబంధించి కొనిజర్ల మండలం గోపతి, బోనకల్ మండలం చిన్నబీరవెల్లి గ్రామాల్లో భూమి స్వాధీనానికి చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-2 కు సంబంధించి మధిర, ఎర్రుపాలెం లలో మిషన్ భగీరథ, అటవీశాఖ లతో స్ట్రక్చర్ ల వాల్యుయేషన్ పూర్తి చేసినట్లు, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామం, మధిర మండలం నిదానపురం గ్రామాల్లో భూ స్వాధీనానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ భూసేకరణ కు సంబంధించి అవార్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అన్నారు. వీధివ్యాపారులకు వెండర్ జోన్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. రోడ్డు భద్రత క్రింద గుర్తించిన 17 జంక్షన్లలో చేపట్టిన భద్రతా చర్యలు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. పనులకు ముందు, పనుల పూర్తి టర్వాత డాక్యుమెంట్ చేసి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, నేషనల్ హైవే పిడి దివ్య, తహశీల్దార్లు సైదులు, రమాదేవి, అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేసిన



ములుగు ఫిబ్రవరి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధి బాదం ప్రవీణ్ విశ్లేషణములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, బాదం ప్రవీణ్ మిల్లర్ల సంక్షేమం కోసం గళం విప్పుతున్నారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు:1. కస్టమ్ మిల్లింగ్ రైస్ సిఎంఆర్ సరఫరాలో ఇబ్బందులుప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యం విషయంలో మిల్లర్లు అనేక సాంకేతిక , ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ నిర్ణీత సమయంలో బియ్యాన్ని అప్పగించడానికి మిల్లర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ, గోదాముల్లో నిల్వ సామర్థ్యం లేకపోవడం, ఎఫ్ ఆర్ కె కెర్నాల్స్ సప్లై చేయకపోవడం, హమాలీ సమస్యలు, రవాణా చార్జీల రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వల్ల మిల్లర్లు నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. 2. బ్యాంకు గ్యారంటీలు, ఆర్థిక భారంప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనల ప్రకారం రైస్ మిల్లర్లు భారీ మొత్తంలో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి రావడం చిన్న, మధ్యతరహా మిల్లర్లకు భారంగా మారింది. దీనివల్ల మిల్లింగ్ ప్రక్రియ సజావుగా సాగడం లేదని, ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించాలని ఆయన కోరారు. 3. విద్యుత్ బిల్లులు మౌలిక వసతులునిరంతరం పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు , మిల్లుల నిర్వహణ ఖర్చులు పెరగడం వల రైస్ మిల్లింగ్ పరిశ్రమ సంక్షోభంలో పడే అవకాశం ఉందని బాదం ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమను కాపాడుకోవడానికి ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. 4. రైతులకు – మిల్లర్లకు మధ్య సమన్వయంధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేయడంలో జాప్యం జరగకుండా చూడాలని, తద్వారా రైతులకు, మిల్లర్లకు మధ్య ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బాదం ప్రవీణ్ కేవలం మిల్లర్ల సమస్యలకే పరిమితం కాకుండా జిల్లా సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటారు.

## పెండింగ్ లొ వున్నా కేసులకు ప్రేత్యేక డ్రైవ్

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, న్యూ ఢిల్లీ దేశంలో ఉన్న స్థాయిలో వున్నా అన్ని కోర్టులలో పెండింగ్ లొ వున్నా కేసుల పరిష్కారం కొరకు మధ్యవర్తిత్వ ప్రేత్యేక నియమావాలళిని రూపొందించి 02.01.2026 నుంచి మొదలుకొని 31.03.2026 వరకు 90 రోజుల పాటు ప్రేత్యేక మధ్యవర్తిత్వ డ్రైవ్ ని నిర్వహించమని అన్ని రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థలను ఆదేశించటం జరిగిందని ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్రం, మరియు మీడియేషన్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, హైకోర్టు, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలను మరియు మండల న్యాయ సేవా సమితులను మధ్యవర్తిత్వ ప్రేత్యేక డ్రైవ్ ని 02.01.2026 నుండి 31.03.2026 వరకు నిర్వహించమని ఆదేశించటం జరిగిందని వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వనపర్తి కోర్టులలో పెండింగ్ లొ వున్నా కేసులను విభాగల వారీగా విభజించి వాటిలో మధ్యవర్తిత్వం కి అనుకూలంగా వున్నా 346 కేసులను గుర్తించడం జరిగిందని శ్రీమతి ఎం. ఆర్. సునీత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి తెలియజేశారు.మధ్యవర్తిత్వం అనేది ఇరుపక్షాలు వారి కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవటానికి మరియు వేగమంతమైన తక్కువ ఖర్చుతో కూడుకున్నదని, ఇందులో ఇరు వర్గాలకు విజయం వర్తిస్తుందని డాక్యుమెంట్స్ సుదీర్ఘ కోర్టు పోరాటాలు ఉండవని ఇరువర్గాలు మాత్రమే మాట్లాడుతారు కానీ వారి ప్రతినిధులు కారని, ఇరు పార్టీల సమ్మతితోనే పరిష్కారం జరుగుతుందని తెలియజేశారు. ఈ 90 రోజుల ప్రణాళికలొ భాగంగా గుర్తించబడిన కేసులలో ఇరువర్గాలకు నోటీసులని పంపించి మధ్యవర్తిత్తుల ఎదుట హాజరు కమ్మని తెలియజేయడం జరుగుతుందని, కావున కక్షిదారులు ఈ మధ్యవర్తిత్వ ప్రత్యేక డ్రైవ్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మధ్యవర్తిత్వం ద్వారా ఆమోదయోగయోగ్యమైన పరిష్కారానికి ఇరువర్గాలు అంగీకరించినట్లయితే ఆ సమ్మతిని రాతపూర్వకంగా రాసి సంబంధించిన కోర్టుకి పంపించి అక్కడ తీర్పు ఇచ్చే విధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ప్రయత్నం చేస్తుందని, దాని ద్వారా కోర్టులలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈమధ్యవర్తిత్వము జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో జరుగుతుందని, వీటిలో వైవాహిక వివాదాలు, వినియోగదారుల వివాదాలు, ఆస్తి విభజన వివాదాలు, భూమికి సంబంధించిన వివాదాలు, కుటుంబ వివాదాలు, రాజీకి పరిష్కార యోగ్యమైన క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. ఈ విధంగా మధ్యవర్తిత్యం ద్వారా పరిష్కరించుకున్నట్లయితే, ఎలాంటి కోర్టు ఖర్చులు ఉండదని అందరికీ ఆమోదంగా త్వరితగతిన కేసులు పరిష్కారం అవుతాయని తెలియజేశారు.

## కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నమంత్రి సీతక్క.



ములుగు ఫిబ్రవరి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధిమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆనంద్ ఆర్ట్ క్రియేషన్స్ నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపాలిటీ ఎదురుగా గత ఆదివారం 15 వ తేదీ న రాత్రి నిర్వహించిన 20వ వార్షిక మహాశివరాత్రి వేడుకలలో పోరిక శ్యామల్ నాయక్ తన మిత్ర బృందంచే ప్రదర్శించిన "శివపార్వతుల కళ్యాణం "అనే నాటక ప్రదర్శనలో శివునిగా శ్యామల నాయక్ పార్వతిగా బోసి వనమాల నటించిన తీరు పలువురిని ఆకర్షించింది. ఈ ప్రదర్శనలో భాగంగా అధిక సంఖ్యలో భక్త జనం హాజరవగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని పోరిక శ్యామల్ నాయక్ 74 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...... శ్యామల్ నాయక్ తన కళల ద్వారా ఎంతో మంది లో మార్పుకు నాంది వేశారని పాటలో జూనియర్ ఘంటసాలగా, నటనలో సీనియర్ ఎన్టీఆర్ లా ఏ పాత్ర పోషించినా అందులో పాదరసం లా ఇమిడిపోయే స్వభావం కలదన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వార్డెన్ గా కొనసాగి మా ఆదివాసి విద్యార్థిని, విద్యార్థులకు సేవలందించారనీ , మరిన్ని సేవలు సమాజానికి అవసరమని వారు ఇలాగే నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొత్తగట్టు ఆనంద్, రాణా ప్రతాప్, డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మున్సిపల్ నాయకులు చింత నిప్పుల బిక్షపతి, రియాజ్ మీర్జా, వంగ రవి యాదవ్, వేల్పూరి సత్యనారాయణ, జక్కుల రేవంత్ ములుగు మార్కెట్ కమిటీ మెంబర్ సమ్మయ్య, మహిళా మండల నాయకురాలు రాధిక, ఉమర్ తదితర కాంగ్రెస్ నాయకులతో అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

## 2018లో మల్లంపల్లి లో జరిగిన "అమ్మకపు రాజకీయాల"పై చర్యలు లేవు

**--కాంగ్రెస్ పార్టీ కి సర్పంచ్ అభ్యర్థి ని లేకుండా చేసిన అనుచరులపై అమ్మకాపు దారులపై చర్యల్లేవ్**
**--ఇప్పుడు క్రమశిక్షణ పేరుతో సీనియర్లకు షాక్?**
**-- క్రమశిక్షణ చర్యలంటే ఏమిటో అర్థం కానీ పరిస్థితిలో నాయకులు**
**--మల్లంపల్లిలో కాంగ్రెస్‌లో డబుల్ స్టాండర్డ్?**
**ఉద్యమకారులపై కుట్ర రాజకీయాలా?**
**గోల్కొండ రాజు**



ములుగు ఫిబ్రవరి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధి. ములుగు లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి ఉద్యమకారులు, సీనియర్ నాయకుల సస్పెన్షన్ పై స్పందిస్తూ మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "2018 స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని మరో పార్టీకి మంత్రి సీతక్క అనుచరులు అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మల్లంపల్లి కి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థి లేకుండా పోయాడన్నారు .ఆ సమయంలో మల్లంపల్లి మండల సాధన సమితి ఉద్యమంలో లో కీలకంగా వ్యవహరిస్తున్న గోల్కొండ రాజు, కానుగంటి సతీష్ ల మిత్ర బృందాన్ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలుచున్న కానుగంటి సతీష్ ను కాంగ్రెస్ వ్యక్తిగా నిలబడాలని స్వయంగా ఎమ్మెల్యే సీతక్క స్థానిక శివమ్ గార్డెన్ వేదికగా ఆహ్వానించినప్పటికి మల్లంపల్లి మండలం గా ఏర్పడ్డాకే పార్టీకి వస్తామనే అంశాన్ని సాధన సమితి నాయకులు సీతక్క కు గుర్తేశారు. మేజర్ గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ లేకుండా అమ్మకాలు జరిపిన తన సొంత అనుచరులపై ఆ సందర్భంలో చర్యలు తీసుకోలేని మంత్రి సీతక్క ములుగు జిల్లా దివంగత నేత నల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి అన్యాయం జరిగిందని భావించి తమ పదవులకు రాజీనామా చేసిన సీనియర్ నాయకులు గోల్కొండ రవి లాంట వారి పై మాత్రం "సస్పెండ్ చేసాం " అంటూ ప్రకటనలు ఇస్తుండటం విడ్డూరం అంటున్నారు. సీతక్క, అనైతిక రాజకీయ వ్యవహార శైలిని సూచస్తుందంటు నాయకులు మేధావులు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో శిక్షలు "తప్పు చేసినవాళ్లకు" కాదా? ప్రశ్నించే వాళ్లకేనా? అన్న ప్రశ్న లేవనేత్తుతున్నారు.దళారులకు, ధనిక ఆదాయ వర్గాలకే సీతక్క రక్షణ కవచమా?మల్లంపల్లి మండలంలో సీతక్కకు అనుచరులుగా చాలామణి అవుతున్న వారిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా,ఎన్ని ఫిర్యాదులు వినిపించినా,పార్టీ స్థాయిలో ఎందుకు చర్యలు ఉండవు అన్న అభిప్రాయం వెలిబుచుతున్నారు .స్థానిక నేతలు బహిరంగంగానే చెబుతున్నారన్నారు.ములుగు జిల్లా సాధన కోసం,మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం,ఏళ్ల తరబడి ఉద్యమాలు చేసిన జిల్లా మండల సాధన సమితి ఉద్యమకారుల పాత్రను ఎవరూ విస్మరించలేరన్నారు.అయితే ఇప్పుడు ఆ ఉద్యమాల నుంచి వచ్చిన నాయకులను సీతక్క తన సొంత రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకొని తర్వాత వారిని పక్కన పెట్టి ఒత్తిళ్లకు గురి చేసే కుట్ర రాజకీయాలను చూసి కాంగ్రెస్ నాయకులు కలవరపడుతున్నారు. అంతేకాకుండా మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు లాంటి ప్రజా ఉద్యమకారుల పట్ల అంతర్గతంగా రాజకీయ ఒత్తిళు ,, అవమానాలు, అడ్డంకులు పెరుగుతున్నాయన్న చర్చ నడుస్తోంది.అమ్మకపు రాజకీయాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నవాళ్లపై చర్యలు లేవు, పార్టీ కోసం పనిచేసిన సీనియర్లపై మాత్రం సస్పెన్షన్ హెచ్చరికలు చేయడం అనేది ప్రజల్లోనే కాదుడపార్టీ శ్రేణుల్లోనూ తీవ్ర అసంతృప్తిని పెంచుతోంది.

## ఓడిపోయామని అధైర్యం వద్దు

### కౌన్సిలర్లతో సమానంగా ప్రాధాన్యత ఉంటుంది ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి శివసేన రెడ్డి




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదు అని, ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్గా బాధ్యత లు చేపట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డిని వారు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారు. చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు. మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి గారికి, డీసీసీ శివసేన రెడ్డి గార్లను వారు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు. మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున బి పంపింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరిని పెబ్బేరు పట్టణ ప్రజలు ఎంతగానో ఆదరించారనీ... దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్గా అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి గార్లు పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని వారు అన్నారు. పెబ్బేరు పట్టడానికి సంబంధించిన 30 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర)బాల్య వివాహాలు నిర్మూలించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు, సంబంధిత శాఖల అధికారులేకాక ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించేందుకు బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా రూపొందించిన రథయాత్ర వాహనాన్ని బుధవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నిర్మూలించేందుకు ప్రజలందరూ సామాజిక బాధ్యతతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలకు సన్నాహాలు చేస్తుంటే ముందుగానే తెలుసుకొని ఆపివేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అమ్మాయిలకు 18 ఏళ్లలోపే పెళ్లి చేయడం వలన వారి చదువు మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్యపరంగానూ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన తల్లితోపాటు శిశువు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఫలితంగా రెండు, మూడు తరాలు వివిధ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల్లో పాలుపంచుకునే వారందరికీ చట్టపరంగా వివిధ శిక్షలు వేయడం జరుగుతుందని ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. పౌరులందరూ బాల్యవివాహాల నిర్మూలనను సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వానికి సహకరించాలని పేర్కొన్నారు. 2030వ సంవత్సరం నాటికి దేశంలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బాల్య వివాహ ముక్త్ భారత్ ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందేశం ప్రతి మండలానికి, గ్రామానికి, ప్రతి ఒక్క ఇంటికి చేరేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. బాల్య వివాహాలు లేని భారతదేశము నినాదంతో రూపొందించిన సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు తమ సంతకాలు చేశారు. అలాగే బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డిడబ్ల్యుఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డీసీపీఓ నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, జస్ట్ రైట్స్ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సిద్ధార్థ్ రెడ్డి



ములుగు ఫిబ్రవరి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధిబుధవారం: ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ డి సి ఆధ్వర్యం లో ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.సిద్ధార్థ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ.సిద్ధార్థ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని, చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్సహించడానికి ఈ పథకం ద్వారా ఎలాంటి గ్యారెంటీ పత్రాలు లేకుండానే కనిష్టంగా 50 వేల రూపాయల నుంచి గరిష్టంగా 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జిల్లా పరిశ్రమ కేంద్రం లో సంప్రదించవచ్చని, దీనికోసం అభ్యర్థుల ధృవీకరణ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, ఇలాంటి అవకాశాలను స్థానిక నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలనుకునేవారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశ్వర్ , లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్, డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకన్న, ఈ డి సి మేనేజర్ విక్రమ్ , అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,జూనియర్ అసిస్టెంట్ రామేందర్,రాధిక శిరీష పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర):వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన,ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్ తో కలిసి బీజేఆర్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగావసంతపురి సెక్షన్ పరిధిలోని బీజేఆర్ 11 కేవీ ఫీడర్ మీద పాత వైర్ మార్చి, కొత్త వైర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పూర్తిగా దెబ్బతిన్న వైర్లను ఈ రోజు బీజేఆర్‌నగర్ బస్తీ దవాఖాన నుండి, ఉప్పలమ్మ గుడి వరకు మార్చడం జరిగిందని చెప్పారు. దీని వల్ల బీజేఆర్‌నగర్, సత్తిరెడ్డి నగర్, సత్యరాఘవేంద్ర నగర్, వెంకటేశ్వర నగర్, ప్రేమ్ విజయ్ నగర్ తదితర కాలనీలలో లో ఓల్టేజీ సమస్య తీరుతుందన్నారు.అదే విధంగా కరెంట్ సరఫరా అంతరాయాలు లేకుండా, వినియోగ దారులకు నాణ్యమైన కరెంట్ సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సిబ్బంది రెడ్యానాయక్, ఉపేందర్,ఆంజనేయులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):జిల్లాలో ప్రజా సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో గల స్టార్ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్- కరీంనగర్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను చేసుకోవాలని, అవసరమైన వారికి ప్రతిమ మెడికల్ సైన్సెస్ వారు కరీంనగర్ లో శాస్త్ర చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 2 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందని తెలిపారు.ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ వారు కెరమెరి మండలంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ శిబిరం నిర్వహణలో కెరమెరి మండల సమాఖ్య ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, స్థానిక సర్పంచ్ లు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, మండల సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ విజయంతో సిపిఐ చారిత్రాత్మక ఘనత

## జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మేయర్ మూడ్ గణేష్‘కు ఘన సన్మానం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)కొత్తగూడెం :కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ 23 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పర్యవేక్షణ, సూచనలతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతర కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించారు. సిపిఐ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇద్దరికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక, ప్రజా వర్గాల విశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి మేయర్, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వి రమణ మూర్తి బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని


## పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వినతి

## సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) :తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ను బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు మరియు ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించి, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి , రోడ్లు, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కూడా పాల్గొన్నారు.

# మేయర్ గుమాల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన గుమాల మమత శ్రీనివాసులు ముదిరాజ్ ని అప్పన్న పల్లి లోని వారి స్వగృహంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రజినీకాంత్ ముదిరాజ్ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దూరేపల్లి లక్ష్మీ రవీందర్ మహబూబ్ నగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాసులు ముదిరాజ్, ముదిరాజ్ సంఘ జిల్లా నాయకుడు పండ్ల శ్రీనివాస్ ముదిరాజ్ ,జడ్చర్ల గుండు శ్రీశైలం ముదిరాజ్, భరత్ ముదిరాజ్, రాము ముదిరాజ్, గంజి శ్రీనివాసులు రాయుడు రవీందర్ రాజేష్ నాయక్ మన్నెపు రెడ్డిలు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు .

ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను గుర్తించి ఉన్నత మేయర్ పదవిని మా కమ్యూనిటీకి ఇచ్చినందుకు ఎమ్మెల్యే ఎన్.ఎం శ్రీనివాస్ రెడ్డికి, డిసిసి జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ , కాంగ్రెస్ నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . త్వరలోనే మహబూబ్ నగర్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన మేయర్ కి కార్పొరేటర్లకు మున్సిపల్ కౌన్సిలర్లకు సర్పంచులకు జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగలచామని పేర్కొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

నార్కెట్పల్లి : విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయాలని నార్కట్పల్లిలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ రాజ్యసభ వీూ ఆర్ కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రానున్న 2026-27 బడ్జెట్లో విద్యారంగానికి 50వేల కోట్ల నిధులు కేటాయించాలి సంక్షేమ హాస్టల్లు గురుకులాలలో మెరుగైన వసతులు కల్పించాలి, ఫీజుల పేరుతో విద్యార్థులు రక్తం తాగుతున్న స్కూల్లో గుర్తింపు రద్దు చేయాలి యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్స్‌కు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల



భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా , 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది ూనుండిు+కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున వీూ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బిజెపి నాయకులు కాబట్టి సత్తన్న, అయితే గోని మహేష్, గిరీష్ రెడ్డి, సురేందర్, యశ్వంత్, ఉపేందర్ రెడ్డి, సుహాస్ గౌడ్, మనీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

## వారానికి ఒక రోజు డివిజన్ లో పర్యటిస్తా

## బాధ్యతతో పని చేస్తాం... కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## 66వ డివిజన్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మేయర్ కోలగని శ్రీనివాస్ వ్యాఖ్యలు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బిజెపి పై నమ్మకంతో కరీంనగర్ నగరపాలక సంస్థ బాధ్యతలను అప్పజెప్పిన పట్టణ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పనిచేస్తామని, డివిజన్ సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు డివిజన్ లో పర్యటిస్తనని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మేయర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ పట్టణం 66 డివిజన్లో 13.5 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ వంగల పవన్ లతో కలిసి మేయర్ కోలగని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. నగర అభివృద్ధి కోసంకరీంనగర్ పట్టణ ప్రముఖులు, ప్రజల సూచనలు, అభిప్రాయాలను , సలహాలను పరిగణలోకి తీసుకొని ముందుకు కొనసాగుతామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసే ఆలోచనతో ఉన్నామని , గతం కంటే మెరుగైన స్థితిలో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థలోని 66 డివిజన్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని,ప్రజలకు రోడ్లు, డ్రైనేజీల



సమస్య ల కు విముక్తి కల్పించే లక్ష్యంతో సంకల్పంతో ఉన్నామన్నారు. కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలో నెలకొన్న సమస్యలపై ప్రధాన దృష్టి సారించి, సాధ్యమైనంతవరకు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. చెత్త సేకరణ, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా , రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ డివిజన్ కు తాగునీటి కొరత రాకుండా చూస్తామన్నారు. నగరపాలక సంస్థలో ప్రజలకు అవసరమయ్యే పనులు త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్లు వంగల పవన్ , గుగ్గిలపు రమేష్, సోమిడి వేణు ప్రసాద్, బండ రమణారెడ్డి, కె పీ చంద్ర, శ్రీనివాస్, తాటి ప్రభావతి, కన్న కృష్ణ, బిజెపి మీడియా కన్వీనర్ కటకంలోకేష్, నాయకులు వరాల జ్యోతి,సురేష్, కొంపల్లి రామన్,శ్రీనివాస్,లడ్డు ముందడ, తనకు సాయి కృష్ణ , కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల మునిసిపాలిటిలో నక్ష సర్వే త్వరగా పూర్తి చేయండి

## – జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర అన్ని మండలాల తహసిల్దా ర్లకు ూ×= 2025 మ్యాపింగ్, భూ భారతి , ముఖ్యమంత్రి, కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు బాలానగర్ కస్తూరిబాయి బాలికల విద్యాలయం పరిశీలించిన అదనపు కలెక్టర్ జడ్చెర్ల ట్రైబల్ మినీ గురుకులం పరిశీలించారు అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ బాలానగర్ , రాజాపూర్ , జడ్చెర్ల మండలాల తహసిల్దార్ కార్యాలయాలను పరిశీలించి తహసిల్దార్ కార్యాలయాల సిబ్బందితో సమావేశం తీసుకొని ూ×= 2025 మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలనీబూత్ లెవెల్ ఆఫీసర్ లతో సమన్వయం చేసుకొని త్వరగా ూ×= 2025 మ్యాపింగ్ చేయాలనీ , భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తఃసిల్దార్లు సిబ్బందికి ఆదేశించడం జరిగింది , ముఖ్యమంత్రి/ కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు .అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్, జడ్చర్ల మునిసిపాలిటి లో జరుగు నక్ష సర్వే ను పరిశీలించడం జరిగింది . జడ్చర్ల మునిసిపాలిటి లో జరుగు నక్ష సర్వే లొ మొత్తం వార్డులు 20 మరియు బ్లాక్స్ 202 వున్నాయి , ఇప్పటివరకు 22 బ్లాక్స్ లో సర్వే కొనసాగుతుంది 1. జడ్చర్ల లో మొత్తం ప్రాపర్టీస్ 18,679 వున్నాయి 2. ఇప్పటివరకు గ్రౌండ్ ఞతీబ్థ్రఱఅన్ర పూర్తైన ప్రాపర్టీస్ 2192 మరియు డిజిటలైజేషన్ పూర్తైన ప్రాపర్టీస్ 14263. మిగతా వార్డ్ లో నక్ష సర్వే కొనసాగుతుందిబాలానగర్ కస్తూరిబాయి బాలికల విద్యాలయం పరిశీలించి పదవ తరగతి చదువుతున్న విద్యార్తినిలతో మాట్లాడటం జరిగింది చదువులో ఉన్నత శిఖరాలు పై చదువులకు పునాది పదవ తరగతిప లో ఉత్తీర్ణత కావున అందరు పరిక్షలు బాగా వ్రాయాలని సూచించడం జరిగింది పాటశాల ప్రాంగణాన్ని పరిశీలించడం ప్రహరి లోపల పరిశుబ్రముగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగింది జడ్చెర్ల ట్రైబల్ మినీ గురుకులం పరిశీలించడం జరిగింది అక్కడ విద్యర్తినిలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు వంట గది ని పరిశీలించి అక్కడ పరిశుబ్రత పాటించాలని సిబ్బందికి సూచించడం జరిగింది నాణ్యమైన తాజా కూరగాయలు ఉపయోగించలని సిబ్బందికి సూచించారు .

# ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ–ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌ను విఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి



ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్ ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి–వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలలో మురిమడుగు పాఠశాల విద్యార్థికి ప్రధమ స్థానం

జన్నారం, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో మురిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థికి ప్రధమ స్థానం లభిం చింది. 8వ, 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్వ హించిన మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష లో జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి వి ద్యార్థి జాదో నవదీప్ నాయక్ ప్రథమ స్థానం సాధిం చినట్లు బుధవారంరోజున పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి. అజయ్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ అనేది ఎవ రి సొత్తు కాదని కష్టపడి చదివే ప్రతి విద్యార్థి ఇలాం టి ప్రతిభా పరీక్షల్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధిం చవచ్చని అన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠ శాల చైర్మన్ పూదూరి పద్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

# తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ఫ్ పై ఒక రోజు వర్క్‌షాప్

## టీజీ సిహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణా రెడ్డి

విజన్ ఆంధ్ర (18) హైదరాబాద్‌తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి టీజీసిహెచ్ఇ తన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రయోజనం కోసం, నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క నిర్ఫ్ పై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది, ఈ వర్క్‌షాప్‌ను టీజీసిహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నిర్ఫ్ ర్యాంకింగ్‌లు మరియు అక్రిడిటేషన్ లను మెరుగు పరచడానికి, ఉన్నత విద్యా మండలి మెంటరింగ్‌ను ప్రారంభించిందని, ర్యాంకింగ్‌లు మరియు అక్రిడిటేషన్ లు పెరగడం వల్ల కళాశాలలకు నిధుల లభ్యత పెరుగుతు అక్రిడిటేషన్ ఫలితాలు మెరుగు అవుతూ. తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల నాణ్యత పెంపొందుతుందని పేర్కొన్నారు, పరిశోధన ఫలితాలు (పరిశోధన అవుట్పుట్. ) సైటేషన్లు పేటెంట్లు నిధులు పొందిన ప్రాజెక్టులు విద్యా పరమైన అవగాహనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు, నిర్ఫ్ ర్యాంకింగ్ నైతిక డేటా నిర్వహణ పద్ధతులపై సామర్థ్య పెంపు వర్క్‌షాప్‌ల ద్వారా టీజీసిహెచ్ఇ విద్యా సంస్థలకు చురుగ్గా మద్దతు ఇస్తోందని. ర్యాంకింగ్‌లను కేవలం ఒక మూల్యాంకన సాధనంగా మాత్రమే కాకుండా అంతర్ భాగ పరిశోధన, ఆవిష్కరణలు మరియు సంస్థాగత సహకారాల ద్వారా తెలంగాణ ఉన్నత విద్య యొక్క వ్యూహాత్మక వృద్ధికి ఒక రోడ్‌మ్యాప్‌గా చూడాలని ఆయన సూచించారు, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. కె. మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మరియు తెలంగాణ ప్రభుత్వ సి.సి.ఇ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ కూడా నిర్ఫ్ ర్యాంకింగ్‌ల ప్రాముఖ్యత సంస్థాగత అభివృద్ధిపై వాటి ప్రభావం గురించి తమ అభి ప్రాయాలను పంచుకున్నారు, గత ఏడాది కాలంగా ఈ దిశగా టీజీసిహెచ్ఇ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వారు వివరించారు, వర్క్‌షాప్ మొదటి సెషన్‌లో వైస్ ఛాన్సలర్ కన్సల్టెంట్ అడ్వైజర్ డా కె.



వీరాంజనేయులు నిర్ఫ్ మెథడాలజజి స్కోర్ వెయిటేజీపై ప్రసంగించారు, రెండో సెషన్‌లో ఉస్మానియా యూనివర్సిటీ స్టాటిస్టికల్ సెల్ నోడల్ ఆఫీసర్ డా జె. ఉపేందర్ టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్ మరియు రీసెర్చ్ స్కోర్‌ను పెంచుకోవడానికి అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు మరియు వ్యూహాలపై మాట్లాడారు, అలాగే ఇన్స్టిట్యూట్ ఆఫ్ అకాడెమిక్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేష్, నిర్ఫ్ డేటా మేనేజ్‌మెంట్‌పై వివరణాత్మక ప్రదర్శన చేస్తూ మార్గదర్శకాల ప్రకారం డేటా అప్‌లోడ్ చేసే సరైన విధానాలను వివరించారు, విద్యార్థులు సంస్థలను ఎంచుకోవడంలో, స్కాలర్ల మొబిలిటీని సులభతరం చేయడంలో, ప్రభుత్వ విధాన రూపకల్పనలో నిధుల నిర్ణయాలకు మద్దతు ఇవ్వడంల జాతీయ ప్రపంచ స్థాయి సంస్థల పని తీరును బెంచ్‌మార్క్ చేయడంలో ర్యాంకింగ్‌ల ప్రయోజనాలను ఈ వర్క్‌షాప్ హైలైట్ చేసింది, ఈవర్క్‌షాప్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి సుమారు వంద మంది ఐక్యు ఏసి కోర్డినేటర్లు. నోడల్ ఆఫీసర్లు మరియు సీనియర్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

# కోటంచకు జాతరకు త్రిదండి చిన్న జీయర్ స్వామి రాక


### లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి ఎమ్మెల్యే జి ఎస్ అర్



భూపాలపల్లి జిల్లా 18 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)బుధవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు.తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు.ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలనిసూచించారు. అగ్నిమాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూకొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ... జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్యకు శుభాకాంక్షలు

### జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మునిసిపల్ నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్యను ఘనంగా సన్మానించామని జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు నూతన చైర్ పర్సన్ గడ్డం అనన్యను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి మొక్క అందజేశారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సభ్యుల సమస్యలు ఏవైనా మీ దృష్టికి వస్తే సానుకూల దృక్పథంతో స్పందించి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విబిరామ్ జీ ఉపాధి పనిదినాలు పెంపు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్చిన విబి జీ రామ్ జీ ఉపాధి హామీ పథకంలో కూలీల పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ మండలంలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో రైతులకు జీ రామ్ జీ పథకంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో కేటాయించి గ్రామాలలో అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. జీ రామ్ జీ పథకం ఉపాధి హామీ కూలీలకు ఉపాధి నిచ్చే పథకం మాత్రమే కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జి రాంజీ పథకానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, బడ్జెట్ లో 95,692 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనంతయ్య, ఉప సర్పంచ్ వసంత, వార్డ్ సభ్యులు ఎస్.అశోక్, నాయకులు ఎం బస్వాలింగం, అర్ధ రాఘవేంద రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మైలార్ దేవరంపల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను పరిశిలించారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్నిఅమలు చెయ్యండి

### TUWJ రాష్ట్ర అధ్యక్షులువిరాహత్ అలీ



హైదరాబాద్ ఫిబ్రవరి18:( విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో త్వరలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం అమలు చేయనున్న ఆరోగ్య పథకంలో జర్నలిస్టులను చేర్చి వారికి కూడా ఆ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔజె) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. ఇవ్వాళ బంజారాహిల్స్ లోని మినిష్టర్ క్వార్టర్స్ లో ఆయన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టిందని, అదే మాదిరిగా ప్రస్తుతం అమలు చేయాలని విరాహత్ అలీ మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు

కమాన్ పూర్ ఫిబ్రవరి 18: కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోఎఫ్ పి ఎస్ టిపెద్దపల్లిల్ల వారి ఆధ్వర్యం లతి 8.9 వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్టులో కమాన్ పూర్, జూలపల్లి మరియు రొంపికుంట ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా జి. రిషిక్ సాయి జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి అనే విదార్థి మొదటి స్థానంలో కె. రుచిత జిల్లా పరిష త్ పాఠశాల కమాన్ పూర్ అనే విద్యార్థి ద్వితీయ స్థానం లో నిలిచారు. మొదటి, ద్వితీయ స్థానం సాధించిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 23–నాడు పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ ఊలెంట్ టెస్టు లో పాల్గొంటారు. మొదటి, ద్వితీయ స్థానం సాధించిన ' విద్యార్థు లను మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అభినందిస్తూ జిల్లా స్థాయిలో కూడ మంచి ప్రతిభను కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

## మాత శిశు కేంద్రం భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

### నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి
### వారం రోజుల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తాము
### హాస్పిటల్ కావాల్సిన ఎక్యూప్ మెంట్ కోసం ప్రతిపాదనలు పంపించండి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ఫిబ్రవరి 18:(విజన్ ఆంధ్ర)మాత శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సూర్యాపేట మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దీర్భాంతి వ్యక్తం చేశారు. అడ శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు.కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏఎన్ఎం ను కలెక్టర్ అభినందించారు. వచ్చే నెలలోపు మాత శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు..మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్యూప్ మెంట్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు..సిబ్బంది సమయపాలన పాటించాలని నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ,సి.ఎస్.ఆర్ఎమ్ఓ జనార్దన్ రెడ్డి, డాక్టర్స్, డిడబ్ల్యూఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న వ్యక్తికి మాజీ జడ్పిటిసి పరామర్శ



జన్నారం, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : బ్లడ్ క్యా న్సర్ తో బాధపడుతున్న పత్రిక విలేఖరి మహేష్ ను మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పరామర్శించారు. జన్నారం మండలానికి చెందిన జన సముద్రం పత్రిక విలేకరి శనిగరపు మహేష్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధి బారినపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జన్నారం తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ బుధవారం రోజున ఆసుపత్రి వెళ్లి చికిత్స పొందు తున్న పరామర్శించి తనవంతు సాయంగా 5 వేల రూపాయలను అందించి అతనికి దైర్యం చెప్పారు. ఆపదలో ఉన్నవారికి మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్ర శేఖర్ తోచిన సాయం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటాడన్న విషయం మరోసారి నిరూపించా రు.


## అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ




ఖమ్మం, ఫిబ్రవరి -18 (విజన్ ఆంధ్ర)గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రతి నెల గ్రామంలో పారిశుద్ధ్యం , త్రాగునీటి సరఫరా అనుసరిస్తున్న విధానాలపై సమావేశాలు నిర్వహిస్తూ మినెట్స్ కాపీ లను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వరకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో గుర్తించిన అంశాలను 4 వారాలలో పరిష్కరించి వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలంలో తక్కువగా ఉపాధి హామీ పనులు జరిగాయని, మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, చేసిన పనుల వివరాలను రికార్డులలో నమోదు చేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపిడిఓ, ఎంపిఓ, ఏఈ పిఆర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మండలంలో ఉపాధి హామీ క్రింద క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కాని పనులు క్లోజ్ చేయాలని, పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోషల్ ఆడిట్ కు సమాంతరంగా ఉపాధి హామీ పనులు కూడా జరిగేలా చూడాలని, ఆడిట్ పేరుతో పనుల్లో వేగం తగ్గవద్దని అన్నారు.మహిళలను స్వశక్తి మహిళా సంఘాలలో భాగస్వామ్యం చేసేందుకు నూతన ఎస్.హెచ్.జి. లను ఏర్పాటు చేయాలని, కొత్త ఎస్.హెచ్.జి. లకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అన్నారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్య భవనాల నిర్మాణం కోసం కేటాయించే స్థలాలు వివాద రహితంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎన్.పి.ఏ గ్రూప్ నుంచి డబ్బు రికవరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రుణాల రికవరి సీరియస్ గా పరిగణించాలని, మహిళా సంఘాలను రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ రుణాలు చెల్లింపు చేసేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పన్నులు వసూళ్ల పై దృష్టి సారించి ప్రతి గ్రామంలో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వంద శాతం పన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీలకు వచ్చే గ్రాంట్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ కె. శ్రీరామ్, డిపిఓ రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా మ్యాపింగ్ పనులను వేగవంతం చేయాలి

### -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) ఎలెక్టోరల్ రోల్స్ సవరణలో భాగంగా ఓటరు జాబితా మ్యాపింగ్ పనులను వేగవంతం చేసి, వచ్చే 20 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బూత్ స్థాయి అధికారులకు (దీూాలు) ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంప్యూటర్ శిక్షణ మందిరంలో మహబూబ్ నగర్ అర్బన్ మండల దీూాలకు నిర్వహించిన ఆన్–లైన్ ఓటర్ సవరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో ఇప్పటివరకు కేవలం 38 శాతం మాత్రమే ఓటరు జాబితా మ్యాపింగ్ పూర్తయిందని గుర్తించి, వచ్చే 20 రోజుల్లో కనీసం 80 శాతం వరకు పురోగతి సాధించాలని సూచించారు. దీూాలు, సూపర్వైజర్లు కచ్చితంగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రతి ఇంటిని సర్వే నిర్వహించాలని, లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా దీూాలతో మాట్లాడుతూ, ఓటరు జాబితా నవీకరణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క దీూా తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, 2025 తాజా ఓటరు జాబితాలోని పేర్లను 2002 ఓటరు జాబితాతో సరిపోల్చి వ్యాపింగ్ చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రోజనీ మ్యాపింగ్‌ను కూడా ఖచ్చితంగా నిర్వహించి నిర్దేశించిన టార్గెట్ ను పూర్తిచేయాలని అన్నారు. ప్రోజనీ మ్యాపింగ్ కొరకు ఇతర అసెంబ్లీ నియోజిక వర్గాలలో ఎక్కడైనా 2002 ఓటరు జాబితాలో ఓటరూ లేదా వారి యొుక్క తల్లితండ్రులు, తాత,అమ్మలు ఉన్నచో అక్కడి దీూా లను సంప్రదించి మ్యాపింగ్ చేయించుకోవాలని అన్నారు.సవరణలో భాగంగా ఏవైనా పేర్ల తొలగింపులు లేదా చేర్పులు ఉంటే వాటిని పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మాత్రమే నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరామ్ నాయక్, ఇతర అధికారులు, దీూాలు పాల్గొన్నారు.

## భూత్పూర్ పి.హెచ్.సి,కె.జి.బి.వి లను తనిఖీ చేసిన కలెక్టర్

### -- ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
### -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ ఎగ్జామ్ రాసిన హిందీ పేపర్ పరిశీలించారు. విద్యార్థులను ఈరోజు హిందీ ఎగ్జామ్ ఎలా రాశారు అని అడిగారు? అక్కడున్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ అక్కడున్న విద్యార్థులతో హిందీ ఎగ్జామ్ పేపర్ ను చదివించింది. కేజీబీవీలో మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సందర్భంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకొని ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా,ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఆవరణ లో ఆడుకోడానికి ప్లే గ్రౌండ్, షెడ్డు నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. భూత్పూర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వృద్ధురాల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ.పి.లో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను, ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. . ఆసుపత్రిలో డెలివరీల గురించి తెలుసుకున్నారు ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్ లు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈనెల ఎన్ని డెలివరీ అయ్యాయి? 4 డెలివరీలు అయినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

## నగర జీవనోపాధికి కీలక ఆధారంగా రాపిడో

### –రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : అతిపెద్ద, అత్యంత చౌకైన వన్ స్టాప్ మొబిలిటీ ప్లాట్ ఫారమ్ అయిన రాపిడో, హైదరాబాద్ లో నగర జీవనోపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి అన్నారు. బైక్, ఆటో, క్యాబ్ విభాగాల్లో వేలాది కెప్టెన్లకు ఇది ప్రధాన ఆదాయ వేదికగా అవతరించిందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 5.4 లక్షలకుపైగా యాక్టివ్ రాపిడో కెప్టెన్లు ఉన్నారని, అన్ని కేటగిరీలలో కలిపి 34.3 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు చెప్పారు. వాహనం రకం, పని విధానాన్ని బట్టి, కెప్టెన్లు నెలకు సగటున రూ.65 వేల నుండి రూ.1 లక్ష వరకు సంపాదిస్తున్నారని తెలిపారు. రోజువారీ ఆదాయం సాధారణంగా రూ.3 వేల నుండి రూ.4 వేల మధ్య ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఆదాయం చాలా మందికి అదనపు సంపాదన అని తెలిపారు.

# మాధకద్రవ్యాల నిర్మూలన సమిష్టి బాధ్యత

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులతో పాటు ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.... డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటివరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిటెక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,, త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# భూసేకరణ వేగవంతం చేసి పూర్తి పునరావాసం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
## ఆర్ అండ్ బి కమిషనర్ శివకుమార్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 18ప్రాజెక్టుల్లో ముంపు గురవుతున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో అధికారులు కీలకంగా వ్యవహరించాలి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలకు న్యాయమైన పరిహారం, సమగ్ర పునరావాస ప్యాకేజీలు అందించడంతో పాటు భూసేకరణ ప్రక్రియను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పురోగతి, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల స్థితి, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని మర్లపాడు మరియు కేశవతాండ గ్రామాల ప్రజల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి పరిహారం అందించాలన్నారు.అలాగే ఆర్ అండ్ ఆర్ కాలనీలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి ప్రాథమిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్వాసితుల జీవనోపాధి దెబ్బతినకుండా వారికి ఉపాధి అవకాశాలు, పునరుద్ధరణ చర్యలు కల్పించాలన్నారు.పరిహారం చెల్లింపులు



పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం పురోగతిని సమీక్షిస్తూ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభావిత కుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి ప్రాధాన్యమని, వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, నిధులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ హైవే శాఖ,సాగునీటి ప్రాజెక్టుల అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ గా స్పందించిన మానవత్వం

## సుతారి మేస్త్రి కుటుంబానికి చేయుతి అందించిన ఆరోగ్య జీవనయాత్ర బృందం



జూలూరుపాడు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలంలోని వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన సుతారీ మేస్త్రి పిన్నుల నరసింహారావు ( అలియాస్ ఉంగరాల మేస్త్రి ) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు దీంతో విషయాన్ని తెలుసుకున్న జూలూరుపాడు వాకింగ్ క్లబ్ ఆరోగ్య జీవనయాత్ర బృందం ఆయన కుటుంబానికి సహాయాన్ని అందించాలని సంకల్పించింది ఆయన దశదిన కర్మలకు గాను 100 కేజీల బియ్యాన్ని వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ వేల్పుల బోస్ బృందం సభ్యులు సాయిని సత్యనారాయణ గడిదేసి ప్రేమ్ కుమార్ ఉసికల భాస్కర్ మార్కాపూరి నరసింహారావు పెండ్యాల నరేష్ పిన్నుల ఆంజనేయులు షేక్ బుడెన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

## మంత్రి వివేక్ కాన్వాయ్ పై ట్రాఫిక్ కోన్ విసిరిన బాల్క
## 14 రోజుల రిమాండ్ విధించిన ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి


మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం లోని మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ సమీపంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి కాన్వాయ్ పై దాడి చేసి, ట్రాఫిక్ కోన్ విసిరెసిన ఘటనలో బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు.బాల్క సుమన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న దాడుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మంగళవారం క్యాతన పల్లి మున్సిపాలిటీలో ఎన్నిక సందర్భంగ మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీ కృష్ణ ఎక్స్ ఆఫీషియో ఓటు వేయడానికి వెళు న్న సందర్భంలో కాన్వాయ్ పై బాల్క సుమన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైతం దాడులకు పాల్పడేవిధంగా ఉసిగోలిపారు.ఎసై గంగారాం, గోపు రాజు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాల్క సుమన్ తోపాటు 20 మంది పై కేసు నమోదు చేశారు.బాల్క సుమన్ ఇంటికి చేరుకొని అరెస్ట్ చేసి, మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వైద్య పరీక్షల అనంతరం కోర్టు లో ప్రవేశపెట్టారు. మంచిర్యాల మొదటి



అదనపు సీనియర్ సివిల్ జడ్జి మర్చి 3 వరకు రిమాండ్ విధించారు.ఈ దాడుల్లో ఓ కానిస్టేబుల్ రాకేష్ తలకు తీవ్ర గాయమైంది.మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి కి తరలించారు.మరో కాంగ్రెస్ కార్యకర్త కు సైతం గాయాలయ్యాయి. మంచిర్యాల కోర్టు ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, అందోళన చేస్తున్నారు. బాల్క సుమన్ పై 6 బి ఎన్ ఎస్ సెక్షన్ ల కింద కేసులు నమోదు చేశారు.ఏ 2 గా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి ని సైతం అరెస్ట్ చేశారు.మంచిర్యాల కోర్టు వద్ద మంచిర్యాల, బెల్లంపల్లి ఏసీపీ లు ప్రకాష్, రవికుమార్, పట్టణ సిఐ ప్రమోద్ రావు తన సిబ్బంది తో బందో బస్తు నిర్వహించారు.

# "శభాష్ బండి"కరీంనగర్ మేయర్ ను బీజేపీ కైవసం చేసుకోవడం అభినందనీయం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను అభినందించిన శివప్రకాశ్ జీ
## సంజయ్ ను సన్మానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, తరుణ్ చుగ్



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించడమే కాకుండా కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోవడంపట్ల బీజేపీ అగ్ర నాయకత్వం సంతోషం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీజేపీ తొలిసారి కార్పొరేషన్ మేయర్ పదవిని చేజిక్కుంచుకోవడం అభినందనీయమని పేర్కొంది. ఈరోజు హైదరాబాద్ శివారులో పండిట్ దీన్ దయాళ్ మహా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పార్టీ సంస్థాగత వ్యవహారాల సంయుక్త ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ, అగ్ర నాయకులు తరుణ్ చుగ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, పార్టీ ఏపీ అధ్యక్షులు మాధవ్ 'శభాష్...బండి సంజయ్" అంటూ అభినందనలు తెలపడంతోపాటు సన్మానించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలోనూ మంచి ఫలితాలు సాధించిన స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ కు సైతం పార్టీ నాయకత్వం అభినందనలు తెలిపింది.

# కరీంనగర్ జిల్లాలో వేగంగా ఇండ్ల నిర్మాణం చేయాలి

## మార్చి 31 వరకు నిర్మాణ పనులన్నీ పూర్తి చేయండి
## డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు అందించేలా చర్యలు
## రాష్ట్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్.
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి అలుగునూరు, కోతి రాంపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన
## ఇండ్ల ప్రోగ్రెస్ పై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి కితాబు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి దశలో ప్రారంభించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిచేసుకునేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులు సంబురంగా గృహప్రవేశాలు జరుపుకునేలా ఇండ్లను రెడీ చేసి ఇవ్వాలని సూచించారు.



బుధవారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూరు కోతి రాంపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో ఎండి గౌతం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పర్యవేక్షించారు. ఇండ్ల నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులతో ఎండి స్వయంగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనులకు ఎంత ఖర్చయింది.. ఎలా పనులు చేయిస్తున్నారు.. ఇసుక.. ఇటుక..కంకర కు ఎంత ధర చెల్లిస్తున్నారు.. బిల్లులు సకాలంలో వస్తున్నాయా.. నిర్మాణ పనుల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా.. ఇప్పటివరకు పనులకు ఎంత ఖర్చు చేశారు.. పనులను ఏ విధంగా చేస్తున్నారు అని సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అన్ని వివరాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయడంతో హ్యాపీగా ఫీల్ అవుతున్నామని వారు ఎండికి వివరించారు. సొంటి కల నెరవేరుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ పెండింగ్లో పెట్టవద్దని పనులు మరింత వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మొదటి దశలో ప్రారంభించిన ఇండ్ల తుది పనులు మార్చి 31పూర్తి కావాల్సిందేనని పేర్కొన్నారు. పనులకు సంబంధించి ఎక్కడా జాప్యం జరగవద్దని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఇసుక ఇటుక సిమెంటు కొంత చౌక ధరల్లో లభించేలా అధికారులు డీలర్లు నిర్వాహకులతో మాట్లాడాలని ఆదేశించారు. కొంత ధర తగ్గడం వల్ల లబ్ధిదారులకు చేయూతనందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. దగ్గర్లో ఉన్న ఇసుక క్వారీల నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్ చాలా బాగుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటు అధికారులను అభినందించారు. బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వారం పదవులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో ఎండి గౌతమ్ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెడీ చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంకేమైనా పనులు పెండింగ్లో ఉంటే వాటిని పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ పీడీ శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి తిమ్మాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డితో పాటు హౌసింగ్ అధికారులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినోబానగర్ పంచాయతీ ఆదర్శంగా నిలవాలి

## గ్రామ సర్పంచ్ గంగావతు నవీన్

జూలూరుపాడు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) వినోబనగర్ లో ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ గంగా వత్ నవీన్ మాజీ ప్రజా ప్రతినిధుల గౌరవార్థం హైమాస్ట్ లైట్ ప్రారంభించారు.వినోబనగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోవడమే తన లక్ష్యమని వినోబా నగర్ సర్పంచ్ శ్రీ గంగావత్ నవీన్ నిరూపించారు. సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన నూతన హైమాస్ట్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఇందుకు వేదికగ అవుతుందని గౌరవప్రదమైన ప్రారంభం ప్రోటోకాల్ కంటే సంస్కారాని కే ప్రాముఖ్యత ఇస్తూ, మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ ని సాదరంగా ఆహ్వానించి, వారి చేతుల మీదుగానే ఈ హైమాస్ట్ లైట్ను ప్రారంభించడం విశేషంకార్యకర్తలే రేపటి నాయకులు ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. నేను ఒక్కడినే కాదు, నా కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగి గ్రామాభివృద్ధిలో ముందుండాలి. వారిని ప్రోత్సహిస్తూ, అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను" అని



పేర్కొన్నారు.ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు: ఈ అభివృద్ధి పనికి సహకరించిన గౌరవనీయులైన వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్నవారు.కార్యక్రమంలో ప్రస్తుత సర్పంచ్ గంగావత్ నవీన్, మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తాం

## మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం
## 28వ వార్డు లో యువ నేత కబీర్ ఆధ్వర్యంలో నూతన పాలక వర్గానికి ఘన సన్మానం

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర):పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. బుధవారం పట్టణంలోని 28వ వార్డులో యువ నేత కబీర్ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి అధ్యక్షతన నూతన మున్సిపల్ పాలక వర్గానికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ బస్వం, కౌన్సిలర్లు రిజ్వానాబేగం ముబారక్, పెంటయ్య, రాజు నాయక్, ప్రవీణ్, మరియాంబేగం సాధిక్, మురళి మోహన్ (అప్పి), బచ్చలి నరేష్, నజీయాబేగంసర్వర్ పాష, శిరీష అనిల్, దిలీప్ కుమార్ లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యువత, స్థానిక నాయకుల సహకారంతో వార్డులను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఎకాంటెస్ట్ కౌన్సిలర్, వార్డు ఇంచార్జ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం అని, ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. విజయకేతనం ఎగరావేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు అని, వార్డు లో సమస్యలపై పోరాడి మళ్ళీ విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ సహకారం తో షాద్ నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. యువ నేత కబీర్ మాట్లాడుతూ... తమ వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, చైర్మన్ ఇతర సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నాయకులు ఇబ్రహీం, మన్సూర్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు సఖిబ్, నాయకులు హలీం, జాఫర్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ అప్పు, జలజ, నాగరాజు, జాహిర్ ఖాన్, ఆసిమ్, సురేష్, డాక్టర్ ప్రేమ్ కుమార్, పరమేశ్వర్, సురేష్, తిరుపతి రెడ్డి, ఇలియాజ్, కిరణ్, రఘు, కొన దేవయ్య కృష్ణ, నవనీత్, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడల్లో శ్రీవర్ధన్ ప్రతిభ



బిజినావల్లి మండలం (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 18 50 మీటర్ల జిగ్ జాగ్ పరుగు పందెంలో కాంస్య పతకం.రాష్ట్ర విద్యాశాఖ అధికారి జెడి వెంకట నరసమ్మ చేతుల మీదగా అవార్డు అందజేత హైదరాబాద్ నగరంలోని దోమలగూడ ప్రాంతంలో నేడు నిర్వహించిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన విద్యార్థి శ్రీవర్ధన్ ప్రతిభ చాటాడు. బిజినపల్లి మండలం గుడ్లనర్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శ్రీవర్ధన్, మేధోపరమైన వైకల్యం విభాగంలో అద్భుత ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నాడు.50 మీటర్ల జిగ్ జాగ్ పరుగు పందెంలో తృతీయ స్థానం50 మీటర్ల జిగ్ జాగ్ పరుగు పందెంలో వేగంగా, చాకచక్యంగా పరుగెత్తి శ్రీవర్ధన్ తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి జిల్లాకు పేరు తెచ్చినందుకు పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త బరిపటి వెంకటయ్యతో పాటు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. జిల్లా విలీన విద్య ఉపాధ్యాయులు బాల నరసింహ చంద్రశేఖర్ వెంకటయ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారుశ్రీవర్ధన్ సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు రంజిత్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరారు.

# భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## –జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):భూభారతి లో భూ సంబంధిత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి కలెక్టరేట్ భవన సముదాయంలోని విభాగంలో గల సెక్షన్ల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ నుండి వచ్చిన ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించే ఫైళ్ళకు తగిన కారణాలు వివరంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చే వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, కారుణ్య నియామకాల క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదికలు అందించాలని తెలిపారు. చెరువులు, కాలువలు, వివిధ అభివృద్ధి పనుల కొరకు సేకరించే భూములకు త్వరగా పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసులపై దృష్టి సారించాలని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు, ఎయిర్ టెల్, బి ఎస్ ఏ ఎన్ ఎల్ టవర్ల నిర్మాణాలకు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా భూ కొలతల అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, పలు విభాగాల పర్యవేక్షకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22 న టిడిపి నూతన కార్యాలయానికి శంఖస్థాపన

## జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి



కడప, (ఫిబ్రవరి 18): ఈ నెల 22 వ తేదీ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శంఖస్థాపన చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి తెలిపారు. కడప నగరంలోని అక్కాయపల్లెలో ఉన్న టిడిపి కార్యాలయ ఆవరణలో నూతన కార్యాలయ నిర్మాణం చేపడుతున్నట్లు టిడిపి కార్యాలయంలో మీడియాకు తెలిపారు. ఈ శంఖస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, జోన్ ఇంచార్జి బీద రవిచంద్రతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు హాజరువుతరాన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని రాష్ట్ర, జిల్లా కమిటి, అనుబంధ సంఘాల టిడిపి నేతలు, పార్లమెంట్, నియోజకవర్గ, మండల పార్టీ నేతలు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి చంద్ర, అధికార ప్రతినిధి చరణ్, మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, కార్యాలయ కార్యదర్శి సంపత్ లు పాల్గొననున్నారు.

# టి యు డబ్ల్యూ జే ఐ జేయు ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం

## ఏ పత్రికకు ఎన్ని అక్రిడేషన్లు

## ఐజేయు జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్ గౌడ్

నాగర్ కర్నూల్: జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 18 నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కొన్ని మండలాల జర్నలిస్టులు అక్రిడేషన్ దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో ప్రయత్నించగా రంగారెడ్డి జిల్లాలో ఆ మండలాలను కలిపినట్లు చూపిస్తుందని దీనివల్ల దరఖాస్తు చేసుకునే జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎదురవుతున్నాయని, వెంటనే ఆయా మండలాలను నాగర్ కర్నూలు జిల్లాకు మార్చి విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే ఐ జేయు జర్నలిస్ట్ యూనియన్ నాగర్ కర్నూల్జిల్లాప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మండలాలను రంగారెడ్డి జిల్లాలో కలపడం వల్ల అక్రిడేషన్ కోసం దరఖాస్తులు పెట్టుకోవడం లోనే కాకుండా ఆ తర్వాత కూడా పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వెంటనే పరిశీలించి నాగర్ కర్నూలు జిల్లాకు ఆయా మండలాలను కలిపి విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ భగవత్ సంతోష్ హామీ ఇచ్చారు. అనంతరం డిపిఆర్ఓ కిరణ్ కుమార్ ను కలిసి అక్రిడేషన్ల అంశంపై చర్చించారు ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి విజయకుమార్ ఆర్ సురేష్ కుమార్లు మాట్లాడుతూ అక్రిడేషన్ల జారీలో పారదర్శకత ఉండాలని ఇలాంటి ఒత్తిడి లకు లొంగి అనర్హులకు అవకాశం కల్పించడంతోపాటు నిజమైన జర్నలిస్టులకు ఇబ్బంది



కలిగే పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరిగే అవకాశాలు ఉంటాయని అలాంటప్పుడు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చెప్పకుండా వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కూడా కోరారు. జిల్లాలోని అన్ని పత్రికల స్టాఫ్ రిపోర్టర్లతో సమావేశం నిర్వహించి అక్రిడేషన్ల జారీకి సంబంధించి విధి విధానాలు ముందుగానే తెలియచేయాలని ఏ పత్రికకు ఎన్ని అక్రిడేషన్లు కార్డు లు వస్తాయన్న విషయాన్ని కూడా స్పష్టత ఇవ్వాలని విజయ్ కుమార్ ఆర్ సురేష్ కుమార్ లు కోరారు. కలెక్టర్ డి పి ఆర్ ఓ లను కలిసిన వారిలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, కర్ణయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, ప్రభాకర్, రాష్ట్ర నాయకులు శ్యామ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, పందిరి శ్రీధర్, పట్టాభి జర్పుల రవీందర్, ఎండి మోబిన్ అహ్మద్ ఖాన్,ఎస్ఎస్ బాబు,అవుట వెంకటస్వామి, రమణ కుమార్, ప్రసాద్, నాగర్ కర్నూల్ కమిటీ ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో రాబోయే పవిత్ర రమజాన్ మాసం కి నగరపాలక సంస్థ నుండి అవసరమైనఏర్పాట్లు చేయండి

## మేయర్ కోలగని శ్రీనివాస్ తో బిజెపి మైనార్టీ మోర్చా నేతలు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో రాబోయే పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బషీరుద్దీన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సిద్దిక్ లు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ లోని మస్జిద్ పరిసర ప్రాంతాలు, మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. రమజాన్ సందర్భంగా మస్జిద్‌ల వద్ద సరైన వీధి దీపాలు, పరిశుభ్రత, ఇఫ్తార్ అనంతరం చెత్త తొలగింపు, తగినంత నీటి సరఫరా, సేహరీ సమయాల్లో హోటళ్లను ఆలస్యంగా నిర్వహించేందుకు అనుమతి, తరావీహ్ నమాజ్ సమయంలో అవసరమైతే తాత్కాలిక రహదారి మూసివేతలు, భద్రతా ఏర్పాట్లు పెంపు



మరియు దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజ్ మరమ్మతులు చేయాలని కోరారు.పవిత్ర రమజాన్ మాసం శాంతియుత వాతావరణంలో జరగడానికి మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. జిల్లాలో నిర్వహించబడే ర్యాలీలు శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి డి.జానకి, నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేశారు. ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.పోలీసులు సూచించిన మార్గాల్లోనే ర్యాలీ నిర్వహించాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సమయపాలన పాటించాలి. ప్రధాన రహదారులను దిగ్బంధం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి డీజేలు, అధిక శబ్ద పరికరాలు ఉపయోగించరాదశబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. అశాంతి లేదా ఉద్రిక్తతలకు దారితీసే నినాదాలు, ప్రవర్తన చేయరాదు.ర్యాలీ భద్రత కోసం నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించాలి.మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి.ర్యాలీలో పాల్గొనే వాహనాలు నియంత్రిత వేగంతో నడపాలి.ప్రజా ఆస్తులకు నష్టం కలిగితే నిర్వాహకులపై బాధ్యత ఉంటుంది.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.మద్యం సేవించి ర్యాలీలో పాల్గొనడం పూర్తిగా నిషేధం.అత్యవసర వాహనాల రాకపోకలకు మార్గం ఖాళీగా ఉంచాలి. పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలి.అనుమతి నిబంధనలు ఉల్లంఘించినా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి.డీజేలు లేదా నిషేధిత శబ్ద పరికరాలు ఉపయోగించినట్లయితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.చట్టవ్యతిరేక చర్యలు, శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.పోలీసుల ఆదేశాలను పాటించని నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి.శాంతియుత వాతావరణం కాపాడేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలి.జిల్లా ఎస్పి నిర్వాహకులు నిబంధనలు పాటించి శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండలం మెడి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, తరగతి గదులు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంబంధం చేయాలని, ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, సరుకుల నిల్వలు, విద్యా బోధన తీరు పరిశీలించారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంటశాల, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినుల ఆరోగ్య పట్ల దృష్టి సారించాలని తెలిపారు. మండలంలోని పల్లె దవాఖానా ను సందర్శించి సార్ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల నిల్వల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.



అనంతరం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సామూహిక మరుగుదొడ్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల సంఖ్య, సౌకర్యాల వివరాలు తెలుసుకుని పిల్లలకు ఇవ్వవలసిన పోషక ఆహారం క్రమం తప్పకుండా అందించాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని సావర్ ఖేడా గ్రామంలో ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన యం ఈ ఓ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర దేవరకద్ర మండల విద్యాధికారి పి. బలరాం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల లక్ష్మీపల్లి , బస్వాయి పల్లి, చౌదర్ పల్లి, ప్రాథమికోన్నత పాఠశాల హాజిలాపూర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్వాయి పల్లి పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లోని తరగతి గదులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా బోధన ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాలను,మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును, పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో హెచ్ యం ఉపాధ్యాయులతో యం ఈ ఓ బలరాం సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కు ధీటుగా బోధన అందుతుందని తెలిసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు, లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, జైపాల్ రెడ్డి, ఖాజ మైనోద్దీన్ , బి.విజయ లక్ష్మీ , నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్ యాదవ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.


# జూలూరుపాడు గ్రంథాలయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎమ్మెల్యే



జూలూరుపాడు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం లోని పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులు తమ కుటుంబానికి చదువుల కోసం ఆర్థిక భారం పడకుండా మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పలు సార్లు భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు కలిసి జూలూరుపాడు మండల కేంద్రం లో శిథిలా అవస్థలో ఉన్న పాత భవనాన్ని మార్చి కొత్త గ్రంథాలయం భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఫిబ్రవరి 18 బుధవారం వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే రామదాసు కు శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే రాందాస్ కృషి ఎంతో ఉంది అని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ను ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ జూలూరుపాడు మండల గ్రంథాలయ కొత్త భవనాన్ని నిర్మించవలసిందిగా కోరారు . స్పందించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ బిల్లింగ్ ఎస్టిమేషన్ గురించి అధికారులకు ఆదేశించారు. జూలూరుపాడు మండలంలో త్వరలోనే క్రొత్త గ్రంథాలయ భవన శంకుస్థాపన జరుగుతుంది అని ఇదంతా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి కి నిదర్శనం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు.

# ప్రతి ఒక్క రైతు నుండి గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించాలి

## –జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):జిల్లాలోని ప్రతి రైతు నుండి రైతు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి తో కలిసి మండల వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులతో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, యాప్ ద్వారా యూరియా ఫ్లాట్ బుకింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ కొరకు ప్రతి ఒక్క రైతు దరఖాస్తు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఫార్మర్ ఐ.డి. ద్వారా ప్రభుత్వ పథకాలు, రాయితీ యంత్రాలు, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు, ఇతర ప్రయోజనాలు కలుగుతాయని, ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన యాప్ పద్ధతి ద్వారా రైతులు ఎరువుల కోసం స్లాట్ బుకింగ్ చేసుకునేలా ప్రతి రైతుకు తెలియజేయాలని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతు భూమి వివరాలు, ఆధార్ కార్డు నకల్ ప్రతి, మొబైల్ నెంబర్ లు తీసుకోవాలని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ పామ్, కూరగాయల సాగు వైపు ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు మనోహర్, మిలింద్, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన

## జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర)బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ

రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి, సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి పూలే ఉమెన్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండలంలో ఏర్పాటు చేసిన అలంపూర్ కు చెందిన మహాత్మా జ్యోతి పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (వుమెన్స్) డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన 2వ వార్షికోత్సవ వేడుకలకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఎస్పీ కి ఘన స్వాగతం పలికారు.వార్షికోత్సవ సభను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా మనం మనల్ని అభివృద్ధి చేసుకోవాలి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భావి పౌరులు అని తెలిపారు. విద్యార్థినిలు ప్రస్తుత పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని, కరెంట్ అఫైర్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అవసరమైన పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉంచేలా స్థానిక ఎస్.ఐ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.లక్ష్యం స్పష్టంగా ఉండాలి, క్రమశిక్షణతో కృషి చేయాలి, అప్పుడు విజయం తప్పకుండా మీ ముందుకు వస్తుంది అని విద్యార్థినిలకు ప్రేరణనిచ్చారు. ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగం, షీ టీమ్స్, భరోసా కేంద్రం, కళాబృందం ప్రతినిధులు విద్యార్థినిలకు సైబర్ భద్రత, మహిళా రక్షణ, చట్టపరమైన హక్కులపై సంక్షిప్త అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ప్రత్యేక అధికారి బి. ఉసేనప్ప , సహాయ ప్రిన్సిపల్ ఏ.టి.పి. కే. పుష్పాంజలి , ధరూర్ ఎస్సై నందికర్, షీ టీమ్ ఎస్సై వెంకటస్వామి, భరోసా ఎస్సై తారక, సైబర్ క్రైమ్ సిబ్బంది, కళాబృందం, షీ టీం సిబ్బంది, ధరూర్ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నివారణ కు చర్యలు

**ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి పై గైనకాలజిస్ట్ డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**

**మెటర్నల్ డెత్ విషయం లో పూర్తి స్థాయి లో విచారణ**

**బాధ్యులు అయిన వారి పై చర్యలు**

**జిల్లా లోని గైనకాలజిస్ట్ డాక్టర్ల తో అవగాహన సదస్సు నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**




కడప,ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)జిల్లా లో మాతా శిశు మరణాల నివారణ కు గైనకాలజిస్ట్ డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం జిల్లా సచివాలయం లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెటర్నల్ డెత్ సర్వేలెన్స్ అండ్ రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.జిల్లా లో మాతా శిశు మరణాల నివారణ కు గైనకాలజిస్ట్ డాక్టర్లు లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ ల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం ద్వారా సుఖ ప్రసవాలను ప్రోత్స హిస్తున్నదని తెలిపారుఅన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మరియుప్రైవేట్ఆసుపత్రులలో సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఇందుకుగానీ జిల్లాలోని గైనకాలజిస్టు డాక్టర్స్ అందరికీ ఒకరోజు అవగాహన సదస్సు ను నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిఎం అండ్ హెచ్ ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారుమెటర్నల్ డెత్ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని, బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రైవేటు ఆసుపత్రులలో సుఖప్రసవాల కంటే సిజేరియన్ల ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతోందని అందుగల కారణాలను సమావేశంలో సమీక్షించారు. జిల్లాలో మెటర్నల్ డెత్ శాతం తగ్గుతోందని ,2025 మార్చి నుండి ఇప్పటివరకు ఎనిమిది డెత్ లు జరిగాయని, ఈ డెత్ లకు గల కారణాలను కేసుల వారీగా సంబంధిత డాక్టర్లు సిబ్బందితో కలిసి కమిటీ సమీక్షించింది. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగరాజు, డి ఐ ఓ డా.ఉమామహేశ్వర కుమార్,జి జి హెచ్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులు డి సి హెచ్ ఎస్ డా. హిమదేవి,డా.కే లక్ష్మీ సుశీల డాక్టర్ సునీల్, డాక్టర్ యాదవేంద్ర రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అక్కి శ్రీనివాస్ గౌడ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, శుభ ముహూర్తాన వారు తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.ుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి, మరియు మున్సిపల్ కమిషనర్ చైర్మన్ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ుబాధ్యతల స్వీకరణ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. పెబ్బేరు పట్టణ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను అన్నారు.ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను అన్నారు.ుకౌన్సిలర్లు మరియు అధికారుల సమన్వయంతో మన మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అన్నారు.ుఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్ ని ఘనంగా సన్మానించారు.

# ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా శనగ కొనుగోలు

**ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (MSP) వద్ద శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**ప్రస్తుత కనీస మద్దతు ధర (రబీ 2026):శనగ క్వింటాలుకు రూ. 5,875/-**

**రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా శనగ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన దని జిలా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా శనగ కొనుగోలు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లాలో సుమారు 80,103 హెక్టార్లలో శనగ పంట సాగు.జిల్లాలోని రైతులు తమ శనగ పంటను దళారుల చేత మోసపోకుండా, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించాలి ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాకు సంబంధించిన కొనుగోలు కేటాయింపులు 1 ' 2 రోజుల్లోఅందనున్నాయి. ఈ నేపథ్యంలో శనగ పండించిన రైతుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన మీఞా వద్ద క్రింది మండలాలలో రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఉత్తర్వులు జారీ అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాము.(ప్రొక్యూర్మెంట్) కొనుగోలు కేంద్రాలు:1.పులివెందుల2. తొండూరు,3.జమ్మలమడుగు,4.ముద్దనూరు,5.ప్రొద్దుటూరు,6.కమలాపురంరైతులు పాటించవలసిన నియమాలు:శనగ పంట సాగు చేసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి.నమోదు చేసిన రైతులకు ఉత్పత్తి పరిమాణం, తీసుకురావాల్సిన తేదీ మరియు కేంద్రం వివరాలు ూమీా ద్వారా తెలియజేయబడునుమీా అందుకున్న రైతులు కేటాయించిన తేదీన సంబంధిత కొనుగోలు కేంద్రానికి పంటను తీసుకురావాలి.శనగ పంటను నూర్పిడి చేసి బాగా ఆరబెట్టి శుభ్రం చేయాలి.తేమ శాతం 14 లోపు ఉండేలా ఆరబెట్టాలి.ముందుగా ఖాళీ గోనె సంచులు ఇవ్వబడవురైతులు తమ సొంత గోనె సంచుల్లోనే పంటను తీసుకురావాలి.నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న శనగలను తూకం వేసి, ఏపీ మార్క్ ఫెడ్ గోనె సంచుల్లో నింపబడును.రైతులు తమ గోనె సంచులను తిరిగి తీసుకెళ్లాలికొనుగోలు కేంద్రంలో లోడింగ్ వరకు అయ్యే ఖర్చును రైతులే భరించాలి.శనగ పంట వ-జతీశీజూ నమోదు అయి ఉండాలి. నమోదు చేసిన రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేయబడునుఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబర్ (×ఖీూజ కోడ్‌తో), పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ప్రతులు తీసుకురావాలిశనగ కొనుగోలుకు నాణ్యత ప్రమాణాలుఅత్యధిక పరిమితి శాతం1.తేమ శాతం – 142.ఇతర వ్యర్థ పదార్థాలు– 13.ఇతర పంట గింజలు– 34.దెబ్బతిన్న గింజలు– 3
5.పాక్షికంగా దెబ్బతిన్న గింజలు–46.రంగు మారిన / విరిగిన గింజలు –27.పూర్తిగా తయారుకాని గింజలు – 68.పురుగుపట్టిన గింజలు – 4,కొనుగోలు పూర్తయిన తరువాత డబ్బులు ఆధార్‌కు లింక్ చేసిన బ్యాంకు ఖాతాలో జమ చేయబడును.జిల్లాలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా వ్యవసాయ,మార్కె ఫెడ్, సహకార శాఖ ల అధికారులు చంద్రా నాయక్,పరిమళ జ్యోతి,వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

# ప్రమాదంలో మెదక్ వ్యాపారి మృతి

మెదక్,ఫిబ్రవరి18 : మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల షాపు యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50) గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా గుర్తించారు. వీరు విజయవాడకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.యాక్సిడెంట్ గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు.

# సిసలైన సాహిత్య పరిశోధకుడు డా.తవ్వా వెంకటయ్య

**సుప్రసిద్ధ కథ నవలా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి**



కడప, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలోనే రాయలసీమ కథాసాహిత్యం పై పరిశోధన చేసిన డా,, తవ్వా వెంకటయ్య రాయలసీమ తొలి కథలను వెలుగులోకి తీసుకొచ్చిన సిసలైన సాహిత్య పరిశోధకుడని సుప్రసిద్ధ నవల, కథా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి కొనియాడాడు. మదనపల్లె రచయితల సంఘం ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం డా.తవ్వా వెంకటయ్య అధికార భాషా సంఘం పూర్వ సభ్యుడిగా మదనపల్లె శాఖా గ్రంథాలయ సంస్థను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠకుల తో మాట్లాడి, గ్రంథాలయంలోని అన్ని శాఖలను సందర్శించి, గ్రంథములను పరిశీలించి గ్రంథాలయ సంస్థ అధికారిణి ఆర్ వసంత కుమారిని అభినందించారు. అలాగే స్థానిక రచయితలతో తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డా. తవ్వా వెంకటయ్యకు ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో టి.ఏస్.ఏ కృష్ణమూర్తి వెంకటయ్య గురించి మాట్లాడుతూ రాయలసీమ తొలి కథా సాహిత్యంపై పరిశోధన చేసి రాయలసీమ కథా సాహిత్యం మిగిలిన తెలుగు ప్రాంతాల కంటే ఏమాత్రం వెనుకపడలేదని తన పరిశోధన ద్వారా తెల్చారని పేర్కొన్నారు. తన పరిశోధన వల్ల మదనపల్లె కు చెందిన కథా రచయిత ఎం.వి పాపన్న గుప్త 1927లో కథలు వెలుగులోకి తెచ్చారని, ఆ ఫలితంగానే ఎం.వి పాపన్న గుప్తా చిత్తూరు జిల్లా తొలి కథా రచయితగా గుర్తింపు పొందారన్నారు..వెంకటయ్య పరిశోధనతో రాయలసీమ నాలుగు జిల్లాల తొలితరం కథా రచయితలు, రచయిత్రులు వెలుగులోకి వచ్చారన్నారు.రాయలసీమలో కరువులు, కక్షలు వ్యవసాయ సంబంధ కథలే తప్ప హాస్య సంబంధ కథలు లేవనుకున్న సందర్భంలో ఈయన తన పరిశోధన ద్వారా 1965 లో ఇదే పట్టణానికి చెందిన విద్వాన్ నెత్తం నరసింహులు రాసిన "హాస్య కథావళి" ని వెలువలోకి తెచ్చారన్నారు. చారిత్రక పరిశోధకులు రాటకొండ నాగవంశీధర్ మాట్లాడుతూ తవ్వా వెంకటయ్య చేసిన రాయలసీమ తొలితరం పరిశోధన గ్రంథం రాయలసీమ కథా సాహిత్య చరిత్రను తిరగరాసిందన్నారు. రాయలసీమలో పలు విశ్వవిద్యాలయాలలో ఎంఏ విద్యార్థులకు మరియు రాయలసీమ కథా సాహిత్యం పైన పరిశోధన చేసే పరిశోధక విద్యార్థులకు ఈయన పరిశోధన గ్రంథం ప్రధాన ఆధార గ్రంథం గా ఉందని గుర్తు చేశారు.పద్యకవి కరణం బాబు విద్యాసాగర్ మాట్లాడుతూ తవ్వా సాహిత్య కృషిని గుర్తించి గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులుగానియమించిందన్నారు.1960 నుంచి ఇప్పటి వరకు అధికార భాషా సంఘం సభ్యులుగానియమించబడిన అతి పిన్న వయస్కుడిగా తవ్వా వెంకటయ్య గుర్తింపు పొందారన్నారు.ఈ సందర్భంగా మదనపల్లె గ్రంథాలయ గ్రంథాలయ అధికారిణి,ఆర్. వసంత కుమారి మాట్లాడుతూ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య గ్రంథాలయాన్ని సందర్శించడం సంతోషకర మన్నారు.ఈ కార్యక్రమంలో సమీక్షకులు ఎన్.శ్రీనివాసులు నాయుడు, గాయకులు వై. నరసింహారెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి.శివానాయక్, లైబ్రరీ సహాయకులు జయమ్మ, సాహిత్య అభిమానులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): గంధ మల్ల రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు, తో కలసి 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేలు గంధ మల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ కట్టిన తర్వాత ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ దే అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని, ఈ పరిహారం తో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాధ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,, తుర్కపల్లి ఎమ్మార్వో జలకుమారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర):పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నారని , అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్ట్ ల వారిగా సిలబస్ మొత్తం పూర్తయిందా అని ఆరా తీశారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి , ప్రతిరోజు ఉదయాన్నే 5 గంటలకు విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను గణితంలో కలెక్టర్ సూటిగా ప్రశ్నలు వేసి, విద్యార్థులకు బోర్డు పై అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఇప్పటి నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని , పరీక్షలకు ఒక ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ఒకటికి రెండుసార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఇప్పటి నుండే గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ముస్లింలకు అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 ( విజన్ ఆంధ్ర):పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున జిల్లాలోని మసీదులు, వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడం జరిగిందిఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.నమాజ్ వేళ లో కరెంటు ఉండేలా చూడాలన్నారు.రంజాన్ మాసం లో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పరిష్టమైన పారిశద్య పనులు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీ వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో , మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీని ఏర్పాట్లు చేస్తామని, , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , పోలీస్ అధికారులు,మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల వివరాలు తెలియజేయండి

కమాన్ పూర్ ఫిబ్రవరి 18: ఇటీవల జరిగిన కమాన్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఖర్చు వివరాలను తెలియజేయాలని ఎంపీడీవోకు వార్డు సభ్యులు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఎన్నికలకు సంబంధించి కమాన్ పూర్ గ్రామపంచాయతీలో గత సంవత్సరం డిసెంబర్ 11 జరిగిన ఎన్నికల్లో మొత్తం ఎంత ఖర్చు జరిగిందని స్టేషనరీ సిబ్బంది భద్రత ఇతర ఖర్చుల వివరాలు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో సూచించారు. ఖర్చులకు సంబంధించిన బిల్లులు వోచర్లు, ప్రతులు ఇవ్వాలని ఏ ఖర్చులు ఏ ఖాతా నుండి చెల్లించబ డ్డాయని వార్డ్ సభ్యులు కోరారు. వివరాలు కోరిన వారిలో రెండవ వార్డు సభ్యుడు గుంజపడుగు నవీన్, 11వ వార్డు సభ్యుడు మెరుగు కుమార్, 12వ వార్డు సభ్యుడు గుడిసెలకు లింగస్వామి, 9వ వార్డు సభ్యుడు పచ్చినూరి రాజ్ కుమార్, ఒకటవ వార్డు సభ్యుడు మిట్టపల్లి సందీప్ 13వ వార్డు సభ్యుడు తూటి రాజులు వినతి పత్రం కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'దేయ' ఫౌండేషన్ ప్రత్యేక తరగతులు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే సబ్జెక్టులపై పట్టు సాధించేలా 'దేయ లెర్నింగ్ సొల్యూషన్స్' సమన్వయంతో ప్రత్యేక ఫౌండేషన్ తరగతులు నిర్వహించనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో దేయ లెర్నింగ్ సొల్యూషన్స్ టీమ్ ప్రతినిధులకు ఆయన అవగాహన ఒప్పందం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 8వ తరగతి విద్యార్థులకు గణితం, ఆంగ్ల భాషల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక బోధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ బోధన కార్యక్రమం 8 నెలల పాటు కొనసాగుతుందని, విద్యార్థులకు ప్రత్యక్ష, డిజిటల్ పద్ధతుల్లో తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. జిల్లాలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఐటీడీఏ పరిధిలోని 3 ఆశ్రమ పాఠశాలల్లో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ నెల 25వ తేదీన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మట్, ఇంచార్జి డీఈఓ ఎస్. రాజేశ్వర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి అజయ్, దేయ సంస్థ ప్రతినిధి ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ చిన్నారుల ప్రభంజనం అభినందించిన

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆటల పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ నెల 17న జరిగిన ఈ పోటీల కోసం జిల్లా నుంచి 26 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లగా, వారు పాల్గొన్న దాదాపు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ స్వయంగా జెండా ఊపి ప్రత్యేక బస్సులో ఈ క్రీడాకారులను హైదరాబాద్‌కు పంపించిన విషయం తెలిసిందే. మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించగా, దానికి తగ్గట్టుగానే విద్యార్థులు క్రమశిక్షణతో ఆడి విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో ఆదిలాబాద్ విద్యార్థులు పట్టుదలతో పోరాడి ఏకంగా 35 బహుమతులను తమ ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక పాయింట్లతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి, జిల్లా కీర్తిని రాష్ట్ర రాజధానిలో చాటారు. ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ ఉష్కం తిరుపతి, బోధన సిబ్బంది రాజన్న, పుష్పవాణి, అశోక్, విద్యార్థులకు అభినందనలు తెలియజేయగా, ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# ఎన్నికల సమయంలో కుట్రలు, కుతంత్రాలు చేసినట్లు ఆదిలాబాద్ అభివృద్ధిలో ఎలాంటి విభేదాలు లేకుండా అన్ని రాజకీయ పక్షాలు కలిసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 18,( విజన్ ఆంధ్రా బుధవారం ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు... జిల్లా అభివృద్ధిలో కుట్రలు చేస్తే దానికి పర్యావసనం మరో విధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు సంతోషకరమైన వార్త అని, ఎయిర్పోర్ట్ కోసం మాస్టర్ ప్లాన్ అప్రూవల్ కావడం జరిగిందన్నారు. ఈ మాస్టర్ పాన్లో చిన్న చిన్న మార్పులు చేసి త్వరలో ల్యాండ్ అక్విజేషన్ కార్యక్రమాన్ని సైతం చేపట్టడం జరుగుతుందన్నారు. ఏర్పాటుకు అనుసంధానంగా ఆదిలాబాద్ జిల్లాలో మరో 10 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు ఈ అభివృద్ధికి రాజకీయ పక్షాలు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఆయన పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో నాయకులు జోగు రవి. లాలా మున్నా. పోశాలు. హనుమాన్లు. గంటా జీవన్ కృష్ణ యాదవ్ . రాకేష్. రాజు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించిన

## జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర) .త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పూర్తిచేయాలని...ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. 9వ జిల్లా స్థాయి సాధికారత కమిటీ, జిల్లా స్థాయి పర్యవేక్షణ సమీక్షా కమిటీ సమావేశాలు నిర్వహించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులకు సంబంధించిన నియామకాలు, కారుణ్య నియామకాలు, గ్రాట్యుటీ మంజూరు, ఉద్యోగుల పే-ఫిక్సేషన్, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిఎల్ఈసి చైర్మన్ మాట్లాడుతూ, డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి సూచికలలో పురోగతి సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, టెండర్లు, క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణలో ఏమరపాటు ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన పారామీటర్ల ప్రకారం ప్రతి విభాగం తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. వివిధ ప్యాక్స్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది బదిలీ విజ్ఞప్తులపై సుదీర్ఘంగా చర్చించి పారదర్శకంగా



ప్రక్రియ నిర్వహించాలని, ఆయా ప్యాక్స్ పరిధిలోని స్టాఫ్ అసిస్టెంట్ల బదిలీలు, ప్యాక్స్ కార్యదర్శుల సర్వీసు వ్యవహారాలపై సమీక్షించి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు, ఆసిఫాబాదు జిల్లా సహకార అధికారి మోహన్, మంచిర్యాల జిల్లా సహకార అధికారి ఎం.సత్యనారాయణ, నిర్మల్ జిల్లా సహకార అధికారి జె. నర్సయ్య, డిడిఎం నాబార్డ్ అబ్దుల్ రావూఫ్, వీరభద్రుడు, ఇన్-ఛార్జ్ సీఈఓ సిహెచ్. రవి, జిఎం ఇ. సూర్య ప్రకాష్, డిజిఎం టి.వెంకటేశ్వర స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర) బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో బుధవారం నిర్వహించిన 287వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళు లర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఒక వర్గానికే పరిమితం కాదని, సమాజ సంస్కరణ, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సేవాలాల్ బోధించిన అహింస, సత్యం, క్రమశిక్షణను జీవితంలో ఆచరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనుల కుల ధ్రువీకరణ పత్రాలు, అటవీ భూముల హక్కుల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని చెప్పారు. జయంతి కార్యక్రమానికి మారుమూల తండాల ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, గ్రీవెన్స్ కౌంటర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్లోని ట్యాంక్ బండ్పై సేవాలాల్ విగ్రహం, జిల్లా కేంద్రంలో బంజారా మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి గొప్పదని, దాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత గిరిజన ప్రజలపై ఉందని అన్నారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కి ఐ టి డి ఏ ద్వారా చర్యలు చెప్పాడుతాం అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష ప్రజల వినతి మేరకు పట్టణంలో సేవాలాల్ చౌక్ ఏర్పాటుపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తదితరులు కలిసి బంజారా నాయక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా చేసిన బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎంపీ జి.నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, నేతలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావ్, నరేష్ జాదవ్, అధికారులు అంబాజీ, సురేష్, పార్థసారథి, బంజారా సంఘాల ప్రతినిధులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు

నిర్మల్, ఫిబ్రవరి 18,(విజన్ ఆంధ్రా);బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన ఖానాపూర్ పట్టణంలో నిర్వహించనున్న జయంతి వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. జయంతి వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వేడుకల ప్రదేశంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే ప్రజల రాకపోకలకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, వాహనాల పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించే ర్యాలీకి కూడా



తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డిఓ రత్న కళ్యాణి, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, గిరిజనాభివృద్ధి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలపై రోడ్డెక్కి నిరసన తెలిపిన పీజీ కాలేజ్ విద్యార్థులు!!

## మెనూ ప్రకారం పీజీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి

### కొల్లాపూర్ పీజీ కళాశాల విద్యార్థులు

కొల్లాపూర్ ఫిబ్రవరి 18 : (విజన్ ఆంధ్ర)కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న పీజీ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి సరిగా అమలు కావడం లేదని బుధవారం కొల్లాపూర్ ప్రధాన మెయిన్ రోడ్డు పై వంటసామనుతో కూర్చొని విద్యార్థులు నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా పీజీ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ,కళాశాల ప్రారంభమై 4 నెలలు గడుస్తున్నా నేటికీ కళాశాల హాస్టల్ లో మెనూ అమలు కాకపోవడంతో పాటు, నాణ్యతలేని భోజనాన్ని అందిస్తున్నారని విద్యార్థు హలో ప్రభుత్వంపై మండిపడ్డారు. గత నెల క్రితం మెనూ ను అమలు చేయాలని కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాతపూర్వకంగా ప్రిన్సిపల్ కి వినతిపత్రాన్ని అందజేసినప్పటికీ మెనూలో రెండు టిఫిన్స్ లను



తొలగించడంతో పాటు విద్యార్థులకు సరైన భోజనం అందకపోవడంతో గత నెల 26న ఇద్దరమ్మాయిలు కుప్పకూలిపోవడం జరిగింది అని,మా సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలి కానీ సమస్యలు సృష్టించే విధంగా ప్రిన్సిపాల్ గారి తీరు ఉందని విద్యార్థులున్నారు. ఇలా అనేకసార్లు ప్రిన్సిపల్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో బుధవారం కళాశాల ముందు ఉన్న రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడం జరిగిందని విద్యార్థులు అన్నారు. ఆందోళనలో పోలీసులకు విద్యార్థులకు వాగ్వాదం జరిగింది అని తక్షణమే మెనూ ను ఏర్పాటు చేసి, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించి, హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులు ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆది,పీజీ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు విలాస్, శివ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ గారి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అనూష - సతీష్ బండారి డీసీసీ డా. నరేష్ జాదవ్




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 18,(విజన్ ఆంధ్ర) ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి.. ఆదిలాబాద్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అనూష – సతీష్ బండారి డిసిసి డా నరేష్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అనూష బండారి ని కలెక్టర్ కి పరిచయం చేసిన...ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్.... ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధి కై భవిష్యత్తు కార్యక్రమాలపై కలెక్టర్ తో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ , తొడసం దౌలత్ రావు , గుడి హత్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ , జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్ ,జాదవ్ శ్రవణ్ నాయక్ , జాదవ్ రాదేశ్యామ్, రాజేశ్వర్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారితో పాటు ఉన్నారు .

# జిల్లా కేంద్రంలో సంత్ సేవలల్ మహారాజ్ 287 వా అధికారిక జయంతి వేడుకలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో ఘనంగా అధికారికంగా నిర్వహించిన సంత్ సేవలాల్ మహారాజ్ 287వ అధికార జయంతి వేడుకల్లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారుఆడే గజేందర్ మాట్లాడుతూ, సంత్ సేవలాల్ మహారాజ్ బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధించిన సన్మార్గం, సమానత్వం, సామాజిక న్యాయం సూత్రాలు నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం ఐక్యంగా ముందుకు సాగి అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ, ఐటిడిఎ పీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు బంజారా సమాజ పెద్దలు, బంజారా సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర):పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నారని , అందులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్ట్ ల వారిగా సిలబస్ మొత్తం పూర్తయిందా అని ఆరా తీశారు.ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి , ప్రతిరోజు ఉదయాన్నే 5 గంటలకు విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను గణితంలో కలెక్టర్ సూటిగా ప్రశ్నలు వేసి, విద్యార్థులకు బోర్డు పై అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఇప్పటి నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని , పరీక్షలకు ఒక ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్లడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులపై ఒకటికి రెండుసార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఇప్పటి నుండే గ్రామాల్లో ప్రజలకు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.